నవతెలంగాణ

డాక్టర్స్ డే

ప్రత్యేక సంచిక

శనివారం | 01 జూలై | 2023 | 12 పేజీలు

తక్కువ ఫీజులతో మెరుగైన వైద్య సేవలు

- శ్రీకష్ణ హాస్పిటల్ డాక్టర్ ఎస్ అశోక్ శెట్టి

నవతెలంగాణ-సంతోష్ నగర్



అన్ని వర్గాల వారికి తక్కువ ఫీజులతో మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యం అని వల్మలపేట్ శ్రీకష్ణ హాస్పిటల్ డాక్టర్ ఎస్ అశోక్ శెట్టి అన్నారు. డాక్టర్స్ డే పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ ఖరీదైన కార్పొరేట్ వ్యవస్థకు ధీటుగా తక్కువ ఖరీదైన టెస్టులు తక్కువ ధరలతో ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ హాస్పిటల్ ఆర్థోపెడిక్ జర్నల్ చెక్ అప్ రెగ్యులర్‌గా పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఇప్పుడు నడుస్తున్న కార్పొరేట్ వ్యవస్థకు ధీటుగా తక్కువ ఫీజుతో తమ హాస్పిటల్లో మెరుగైన వైద్యం జరుగుతుందని చెప్పారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- డాక్టర్ జె రామదాసు

నవతెలంగాణ-వనస్థలిపురం



తన వద్దకు తనను నమ్మి వచ్చిన రోగికి మెరుగైన వైద్యం అందించ టమే తన లక్ష్యమని జీవన్ సాయి మల్టీస్పెషల్టీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ జె రామదాసు అన్నారు. డాక్టర్స్ డేను పురస్కరించుకుని నవతెలంగాణ ప్రతినిధితో వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి వనస్థలిపురం చుట్టుపక్కల ప్రాంతాల వాసులకు మెరుగైన వైద్యం అందిస్తూ వారి మన్నల్ని పొంది అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ నూతనంగా మల్టీస్పెషల్టీ హాస్పిటల్ ఏర్పాటు చేసి మరింత సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. పేద, మధ్యతరగతి వాసులను అనువైన వారిని దృష్టిలో ఉంచుకుని మెరుగైన సేవలు అందించడంలో జీవన సాయి మల్టీస్పెషల్టీ హాస్పిటల్ ముందుంటుందన్నారు. తన సతీమణి తనకు సహాయసహకారాలు అందిస్తూ ఇదే ఆస్పత్రిలో గైనకాలజిస్ట్‌గా రోగులకు సేవలందిస్తున్నదన్నారు. డాక్టర్స్ రోగికి ప్రాణాలు పోయాలని తపనతో ఉంటారు గానీ, ప్రాణాలు తీసే పొరపాటు ఏమాత్రం చేయర న్నారు. రోగులకు సంబంధించిన కుటుంబీకులు ఆవేశానికి లోనవ్వకుండా డాక్టర్ సలహాల మేరకు వైద్య సేవలు అందుకోవాలని అన్నారు. జీవన్ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అన్ని రకాల మెరుగైన సేవలుఅందుబాటులో ఉన్నాయని, వనస్థలిపురం వాసులకు అన్ని రకాలుగా ఉపయోగపడే ఆధునికరమైన పరికరాలతో మల్టీస్పెషల్టీ హాస్పిటల్ ని రూపొందించినట్టు తెలిపారు. తన తోటి డాక్టర్స్ కు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.



'అందంతో ఆనందం.. ఆనందంతో ఆరోగ్యం'

- డాక్టర్ ఎం.నరసింహారావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్



అందంతో ఆనందంగా ఆనందంతో ఆరోగ్యంగా ఉండడానికి బార్బీ స్కిన్ కేర్ క్లినిక్ 25 సంవత్సరాల నుంచి ఎంతో కృషి చేస్తుందని బార్బీ స్కిన్, కాస్మోటిక్ అండ్ లేజర్ క్లినిక్ ఎండి డాక్టర్ ఎం.నరసింహారావు అన్నారు. నయనమ్.. ప్రధానమ్ అన్నట్లుగా శరీరంలో అన్ని భాగాల తర్వాత అధిక ప్రాధాన్యత చర్మానికి ఉంటుందన్నారు.బొల్లి మచ్చలు అంటువ్యాధి కాదని, భయపడవలసిన అవసరం లేదన్నారు. ఎలాంటి చెట్ల మందులు తీసుకోకుండా, నొప్పి లేకుండా ట్రీట్ మెంట్, డైట్ ద్వారా తగ్గించుకోవచ్చునని నిరూపించారు. బొల్లి మచ్చలు ఉన్నవారు బాధపడవలసిన అవసరం లేదన్నారు. ముఖ్యంగా తమ స్కిన్ కేర్ క్లినిక్ లో బొల్లి మచ్చల వ్యాధిని తగ్గించడం, నల్ల మచ్చలు, మొటిమలు, మొటిమ గుంటలు నిర్మూలించడంలో లేజర్ అండ్ సర్జికల్ చికిత్సల ద్వారా పూర్తి నయం చేయవచ్చునన్నారు.జుట్టు రాలడం, బట్టతల లకు అత్యాధునిక చికిత్సలు అందిస్తున్నామన్నారు. తమ క్లినిక్ లు హిమాయత్ నగర్, కోఠి, కేపీహెచ్ బి కాలనీ, ఏపీలో విజయవాడ, వైజాగ్ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అన్ని తరగతుల వారికి అందుబాటులో ఉండే విధంగా వైద్యం చార్జీలు ఉండడం తమ ప్రత్యేకత అన్నారు. ప్రతీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 1 గంటల వరకు పేదలకు ఉచితంగా హిమాయత్ నగర్ బ్రాంచీలో వైద్య సేవలతో పాటు భోజన సౌకర్యం ఉంటుందన్నారు. అన్ని రకాల చర్మ, కాస్మోటిక్ చికిత్సలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్: 8885625515 సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.











నవతెలంగాణ

డాక్టర్స్ డే

ప్రత్యేక సంచిక | శనివారం |01 జూలై| 2023 | 12 పేజీలు

హెల్త్ హబ్‌గా హైదరాబాద్



- రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పలు మార్పులు
- జిల్లాకో మెడికల్ కాలేజ్.. బస్తీదవఖానాలు
- దేశానికే రోల్‌మాడల్‌గా తెలంగాణ

(ఇ.రత్నాకర్)

తెలంగాణ రాక ముందు సూపర్ స్పెషాలిటీ వైద్యం అన్నా, వైద్య విద్య కావాలన్నా.... తెలంగాణ ప్రజలకు అందని ద్రాక్షగా ఉండేది. మెరుగైన వైద్యం కోసం ఇతర పట్టణాలు, దేశాలు వెళ్లాల్సిన పరిస్థితి. ఉమ్మడి పాలనలో సరైన వైద్యం అందక ప్రజలు నరకయాతన అనుభవించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీన్ మారింది. నాణ్యమైన వైద్యసేవలు, వైద్య సదుపాయాలు విస్తరించాయి. అన్ని వైద్య సదుపాయాలు ఒకేచోట లభ్యమవుతున్నాయి. ఈ క్రమంలో హెల్త్ హబ్‌గా మారిన హైదరాబాద్ దేశ, విదేశాల పేషెంట్లను ఆకర్షిస్తోంది. మెరుగైన శస్త్రచికిత్సలు, అత్యాధునిక వైద్య సేవలు అందుతుండడంతో దేశంలోని ఇతర రాష్ట్రాలే కాకుండా ప్రపంచం నలుమూలల నుంచి



నగరానికి వచ్చి వైద్య సేవలు అందుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రయివేటు, ప్రభుత్వ, కార్పొరేట్ వైద్యానికి నగరం కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. ఆర్యోగ పరిరక్షణ, వైద్యరంగం మరింత అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నది.

జిల్లాకో మెడికల్ కాలేజీ

నాడు వైద్యానికి, వైద్య విద్యకు కరువు ప్రాంతంగా ఉన్న రాష్ట్రం నేడు, సూపర్ స్పెషాలిటీ వైద్యానికి, నాణ్యమైన వైద్య విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. నేడు జిల్లాకో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నారు. గతేడాది ఒకేసారి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా, 8 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోగా, ఈ ఏడాది 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకునే దిశగా కసరత్తు చేస్తున్నారు. 2014కు ముందు తెలంగాణలో 20 మెడికల్ కాలేజీలు ఉంటే, 2022 నాటికి 46కు చేరుకున్నాయి. ఈ ఏడాది 9 కలిపితే మొత్తం 55కు సంఖ్య చేరుతుందన్నారు. 65 ఏండ్లలో 20 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే, 9 ఏండ్లలో 35 మెడికల్ కాలేజీల ఏర్పాటు జరిగింది. మెడికల్ సీట్లు నాడు 2950 ఉంటే, ఇప్పుడు 7090కి పెరిగింది. ఈ ఏడాది 9 కాలేజీల్లో సీట్లు కలుపుకుంటే 7990 అవుతాయి. ఇదిలావుండగా ప్రతి నియోజక వర్గానికి డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు. నాడు మూడు ఉంటే, నేడు 102డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేశారు.

అప్పటి బొక్కల దవాఖానే నేటి నిమ్స్

నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్) (నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్) తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని పంజాగుట్టలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి. 1961లో నిర్మించబడిన ఈ ఆస్పత్రికి స్థాపకుడైన హైదరాబాద్ నిజాం పేరును పెట్టారు. దీనిని యువరాణి దుర్రేషేవర్ ప్రారంభించారు. నిమ్స్ అసలు పేరు బొక్కల దవాఖాన. నిజాం ఆర్థోపెడిక్ ఆస్పత్రిని 1964, డిసెంబరు 22న అప్పటి కేంద్ర రైల్వేమంత్రి ఎస్.కె. పాటిల్ ప్రారంభించాడు. ఆస్పత్రి తొలి సూపరింటెండెంట్‌గా ఉన్న ఆర్థోపెడిక్ సర్జన్ ఎం. రంగారెడ్డి, ఆర్థోపెడిక్స్ కోసం ఒక ప్రత్యేక ఆస్పత్రి నిర్మించేలా నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్‌ను ఒప్పించి, నిజాం ట్రస్ట్ కింద స్థలం కేటాయింపు చేయించారు. నిజాం ఛారిటబుల్ ట్రస్ట్ ఈ ఆస్పత్రిని అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అప్పగించే వరకు డాక్టర్ రంగారెడ్డి ఆస్పత్రి నిర్వాహకుడిగా బాధ్యతలు నిర్వర్తించాడు. ఇదిలావుండగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ప్రాంతంలో ఉన్న మానసిక ఆస్పత్రిని నిజాం పాలనలో హైదరాబాద్ రాష్ట్రంలో స్థాపించబడిన పురాతన ఆరోగ్య సంస్థల్లో ఇదీ ఒకటి. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ ఆస్పత్రి, రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే మానసిక ఆరోగ్య రోగులకు సేవలు అందిస్తోంది.

బస్తీ దవాఖానాలు

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ భాగస్వామ్యం, సహకారంతో నగరంలో ప్రజా ఆరోగ్యం కోసం జీహెచ్ఎంసీ విశేష కృషి చేస్తున్నది. వివిధ ప్రాంతాల్లో నివసించే బీద ప్రజల ఆరోగ్యం కోసం ఎలాంటి రుసుము లేకుండా మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేశారు. అందులో భాగంగా నగరంలో వార్డుకు రెండు చొప్పున బస్తీ దవాఖానలు ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు 286 అందుబాటులోకి వచ్చినందున 1,కోటి, 70లక్షల 44వేల 671 మందికి




ఆరోగ్య పరీక్షలు, సేవలు అందించారు. బస్తీ దవాఖానలో షుగర్, బీ.పీ, ఎక్స్ రే, సుమారు 57 వ్యాధులకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా సేవలు అందించడం మూలంగా కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగు పడిందని చెప్పవచ్చు. ఇప్పటి వరకు 1,70,44,671 మందికి ఆరోగ్య పరిక్షలు నిర్వహించినట్టు తెలిసింది.



ప్రజా సేవలో ఓనుస్ ఆస్పత్రి

నవతెలంగాణ-సంతోష్‌నగర్



ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించేందుకు ప్రజా వైద్య సేవ రంగంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు అందిం చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఓనుస్ ఆస్పత్రి డాక్టర్ బాలరాజు నాయుడు అన్నారు. డాక్టర్ డే సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు వైద్యులందరికీ డాక్టర్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరి అని.. తక్కువ తినాలి అని.. మూడు నెలలకు ఒకసారి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హైదరా బాద్ చంపాపేట్ డివిజన్ పరిధిలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజలకు ఆర్థోపెడిక్ సర్జరీ ఆర్థోపెడిక్ సర్జన్ జైంట్ రీప్లేస్మెంట్ అత్యాధునిక సౌకర్యాలతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ నిత్యం ఓపి సేవలు అందిం చేందుకు ప్రత్యేక చికిత్స నిర్వహిస్తు న్నామన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువ ఉం టుంది కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



అరోరాలో యూత్ ఫర్ యోగా డే

నవతెలంగాణ-బోడుప్పల్

యువతలో వస్తున్న మానసిక రుగ్మతలు తగ్గించేసే పనిమీద దృష్టి సారించాలంటే యోగ చాలా ఉపయోగపడుతుందని ప్రముఖ యోగా చార్యులు డాక్టర్ పోట్ల రామకోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పర్వతాపూర్ లోని ఆరోరా టెక్నాలజికల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కాలేజీలోని ఎన్ఎస్ఎస్ విభాగం, సంస్కృతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో యూత్ ఫర్ యోగా అనే పేరుతో కళాశాల విద్యార్థులకు యోగాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా చార్యులు డాక్టర్ పోట్ల రామకోటేశ్వరరావు మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా యువతలో మానసిక ఒత్తిడి తగ్గి చేసే పనిమీద దృష్టి సారించవచ్చని అన్నారు. యోగ గురువు పర్యవేక్షణ లో విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలు ప్రదర్శించారు , ఈ సందర్భంగా కళాశాల హ్యూమానిటీస్ అండ్ అప్లైడ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగాభ్యాసం సులువైన సాధనమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్-ఎస్ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందించారు , ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ బాలకృష్ణారెడ్డి, సంస్కృతి ఫౌండేషన్ ప్రతినిధులు అనుపమ షా, తుకారం, విద్యార్థులు పాల్గొన్నారు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం

- వింధ్య హెల్త్ కేర్ స్పెషాలిటి క్లినిక్, లేజర్ కంటి ఆస్పత్రిలో అందుబాటులో గైనకాలజీ క్లినిక్, ఆర్థోపెడిక్ క్లినిక్‌లు
- ప్రముఖ కంటి వైద్యులు, వింధ్య హెల్త్ కేర్ స్పెషాలిటి క్లినిక్, లేజర్ కంటి ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ నవనీత్ సర్వే

నవతెలంగాణ-మల్కాజిగిరి

మానవ ఇంద్రియాల్లో అతి ముఖ్యమైనవి కండ్లు. కండ్లు లేని జీవితం ఊహించుకోలేము. మానవ శరీర అవయవాల్లో కండ్లకు ఉన్న ప్రాధాన్యత వేరు. ఈ ఆధునిక ప్రపంచంలో మనుషుల ఆహారపు అలవాట్లు, జన్యు పరమైన ఇబ్బందుల వలన కంటి జబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రముఖ కంటి వైద్యులు, వింధ్య హెల్త్ కేర్ స్పెషాలిటి క్లినిక్, లేజర్ కంటి ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ నవనీత్ సర్వే అంటున్నారు. శనివారం డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ కంటి జబ్బులు, వాటి పరిష్కార మార్గాలు వివరించారు.

- నవజాత శిశువులు ప్రీ టర్మ్ డెలివరి లేదా 1500 నుండి 2000 గ్రాముల బరువు కన్నా తక్కువ బరువుతో పుట్టిన నవ జాత శిశువులు రెటినోపతి ఆఫ్ ప్రీ మెచ్యూరిటి బారిన పడే అవకాశాలు ఉంటాయన్నారు. వీరికి ఆర్ఒపి ద్వారా స్క్రీనింగ్ చేసి రెటినల్ ఇంజక్షన్ లేదా రెటినల్ లేజర్స్ ద్వారా కంటి పరిష్కారం చూపించ వచ్చునన్నారు. అశ్రద్ధ వహిస్తే శాశ్వత అంధత్వం వచ్చే ప్రమాదం ఉందన్నారు.

- పాఠశాల విద్యార్థుల నుంచి కౌమారదశ వరకు రిఫ్రాక్టివ్ ఎర్రర్స్ పరీక్షలు నిర్వహించి కాంటాక్ట్ లెన్స్, స్పెక్ట్రాక్ట్ కరక్షన్ లేదా లాసిక్ సర్జరీ ద్వారా కంటి జబ్బులు తొలగించవచ్చన్నారు.

- 40 సంవత్సరాలు దాటిన వారిలో క్యాటరాక్ట్ గల వారికి క్యాటరాక్ట్ సర్జరీ విత్ ప్రీమియం ఐఓసి ఇంప్లాంటేషన్ సింట్రా ఓకులర్ లెన్స్ ద్వారా చికిత్స అందించవచ్చన్నారు. 40 సంవత్సరాలు దాటిన



షుగర్, బీపీ పేషంట్లకు రెటినోపతి (షుగర్) హైపర్‌టెన్సివ్ (బి.పి) పేషంట్లకు రెటినా లాన్సర్స్ లేదా ఇంజక్షన్ ద్వారా చికిత్స అందిం చవచ్చని తెలిపారు.

- 20 నుంచి 60 సంవత్సరాల వారికి ప్రెజర్ ఎక్కువై కంటిపై ఒత్తిడి పెరగడంతో కంటి నరం ఒత్తిడికి గురైనప్పుడు గ్లూకోమా స్క్రీనింగ్ ద్వారా చికిత్స అందించవచ్చని తెలిపారు. ఈ ఆస్పత్రిలో గైనకాలజీ క్లినిక్, ఆర్థోపెడిక్ క్లినిక్‌లు అందు బాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

'సంతానలేమితో బాధపడుతున్న వారికి ఐవీఎఫ్ ఒక వరం'

ఏవా ఫెర్టిలిటీ ఆస్పత్రి ప్రముఖ స్పెషలిస్ట్ డాక్టర్ శ్వేతా తూముల



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రస్తుతం సంతానలేమితో బాధపడుతున్న ఎన్నో జంటలకు ఐవీఎఫ్ వంటి ఆధు నిక వైద్య చికిత్స ఒక వరంగా మారిందని ఏవా ఫెర్టిలిటీ హాస్పిటల్ ప్రముఖ స్పెషలిస్ట్ డాక్టర్ శ్వేతా తూముల అన్నారు. ఐవిఎఫ్ చికిత్సలో సక్సెస్ రేటు ఎక్కువగానే ఉన్నప్పటికీ కొన్ని జంటల్లో ఐవీఎఫ్ చికిత్స పలుమార్లు విఫలమవడం చూస్తుంటామన్నారు. అందుకు వారి జీవనశైలి లోపలతో పాటు మరి కొన్ని కారణాలుంటాయన్నారు. కెరీర్‌కు ప్రాధాన్యతనిస్తూ ఆలస్యంగా పెండ్లి చేసుకోవడం, లేటు వయస్సులో పిల్లల కోసం ప్లాన్ చేసుకోవడం, ఈ క్రమంలో అండాలు, శుక్రకణాల సంఖ్య, నాణ్యత తగ్గిపోవడం, ఇప్పుడే పిల్లలు వద్దని వాయిదా వేయడం వంటి వ్యక్తిగత కారణాలతో పాటు స్థూలకాయం, ఒత్తిడి వంటి అనారోగ్యాలు ఐవిఎఫ్ వైఫల్యానికి దారితీస్తున్నాయని ఆమె చెప్పారు. అందుకే పెళ్లయ్యాక ఆలస్యం చేయకుండా సరైన వయస్సులో పిల్లల కోసం ప్లాన్ చేసుకుంటే సహజంగానే గర్భం ధరించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఒకవేళ పలు సమస్యల రీత్యా పిల్లల్ని కనలేకపోయిన ఆ వయ స్సులో ఐవిఎఫ్ ప్రయ త్నా లు ఫలించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇన్ ఫెర్టిలిటీ మగవారిలో 40 శాతం, ఆడవారిలో 60 శాతం ఉంటుందని, ఈ మధ్యకాలంలో అవగాహన పెరగడంతో మగవారు వారి ప్రాబ్లమ్స్ చెక్ చేయించుకోవ డానికి హాస్పిటల్స్ కు వస్తున్నారన్నారు. ధూమపానం, మద్యపానం, అలవాట్ల వల్ల మగవారిలో శుక్రకణాల సంఖ్య, ఆడవారిలో అండం పునరుత్పత్తి దశలు తగ్గిపోతున్నాయన్నారు. ఇన్‌ఫెర్టిలిటీ తో ఎప్పుడైతే పిల్లలు కావాలనుకుంటున్నారో అప్పుడు మద్యపానం, ధూమపా నం తగ్గించుకోవాలని ఆమె సూచించారు.

పార్కుల అభివృద్ధి కోసం వెంటనే చర్యలు చేపట్టండి

కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-అడిక్‌మెట్

పార్కుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ అన్నా రు. శుక్రవారం హార్టికల్చర్ డైరెక్టర్ శ్రీనివాస్‌ని తన కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లోని కెనరా బ్యాంక్ పార్కు, సురభి పార్కు, అశోక్ నగర్ కల్చరల్ పార్కులతో పాటు మిగిలిన అన్ని పార్కులలో కావాల్సిన సదుపాయాలను సమకూర్చాలని, వాటిలో మొక్కలు పెంచడం, నూతన బోరింగ్ అమర్చడం, సుందరీకరణ వంటి పలు సదుపాయలను వెంటనే సమకూర్చాలని సూచించారు. పార్కుల అభివృద్ధికి వెంటనే చర్యలు చెప్పటి పనులు ప్రారంభిస్తామని హార్టికల్చర్ డైరెక్టర్ శ్రీనివాస్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.

వైద్యుల సేవలకు దేశం సెల్యూట్



నవతెలంగాణ-సీటీబ్యూరో :

డాక్టర్స్ డే సందర్భంగా నక్షత్ర ఆస్పత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కృష్ణ తులసి శీతలం వైద్యులందరికి అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో జులై1 జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిర్వహిస్తుంది. 1991 జులై 1వ తేదీన దేశంలో మొదటి జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకున్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు అ కార్యక్రమాన్ని జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కరోనా కారణంగా ఎంతోమంది వైద్యులు తమ ప్రాణాలు కోల్పో యారు. కరోనా మహమారి నుండి ప్రజల ప్రాణాలు కాపాడే క్రమంలో కరోనా సెకండ్ వేవ్‌లో దాదాపు 800 మంది వైద్యులు మరణించారని ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా కరోనా వైరస్ పేద ఉన్నత వర్గాలను తేడా లేకుండా ప్రతి ఒక్కరిపై ప్రభావం చూపింది. చాలా మంది జీవితాలు చిన్నాభిన్నమైయ్యాయి. ఇటువంటి కాలంలో డాక్టర్లు ప్రాణాలకు తెగించి కరోనా లాంటి మహ్మమారిపై అవిశ్రాంతంగా పోరాడుతూ రోగుల బాధలు తీర్చడానికి కృషి చేసే కర్మ వీరులు డాక్టర్లు. అలాంటి డాక్టర్లు అందరికీ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలపాలన్నారు.

వైద్య వృత్తి ఓ అద్భుతం

- మానవ సేవే మాధవ సేవ..ప్రాణం పోసే సదవకాశం వైద్యుడిదే
- వైద్యపితామహుడు 'బిసి రాయ్'
- నేడు డాక్టర్స్ డే సందర్భంగా...

నవతెలంగాణ సంతోష్‌నగర్

మానవ సేవే మాధవ సేవ అనే నానుడి వైద్యుల నుంచి పుట్టిందని గర్వంగా చెప్ప వచ్చు. ప్రజలు కనిపించని భగవంతునికి కంటే ఆరోగ్యం బాగుచేసిన వైద్యుడినే భగవం తుని తో సమానంగా ఆరాధిస్తారు. అలాంటి దర్శానిక తకు నిలువెత్తు నిదర్శం బిసి రాయ్. అందుకే ఆయన చరిత్రలో చిరస్మరణీయులు గా చిరస్థాయిగా నిలిచారు. అలాంటి గొప్ప మహానుభావుడి అడుగుజాడలలో నడిస్తే జీవితానికి, వైద్య రంగానికి సార్ధకత వుంటుందని వైద్యులు చెబుతున్నారు. పవిత్రమైన వైద్యవృత్తిని చేపట్టిన నేటి, రేపటి వైద్యులు, వైద్యులను ఆరాధిస్తున్న ప్రజల కోసం డాక్టర్స్ డే ప్రాముఖ్యత గురించి నవతెలంగాణ ప్రత్యేక కథనం..



ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే మహెూన్నతమైన సంకల్పం గల గొప్ప వ్యక్తి డాక్టర్ బీసీ రాయ్. డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ వైద్య పరంగానేగాక రాజకీయం గాను ప్రతిభను కనపరిచిన మానవతావాదిగాను, ప్రజ్ఞాశాలిగా చెప్పవచ్చు. ఆయన జీవితంలో వైద్య, రాజకీయ రంగాల్లో ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారు. తన జీవితాన్ని వైద్యరంగానికి అంకిత మిచ్చిన మహెూన్నత వ్యక్తి బీసీ రాయ్ జన్మదినం, వర్ధంతి సందర్భంగా వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. అలాంటి మహెూన్నత వ్యక్తిని గుర్తు చేసుకోవడం సముచితంగా ఉంటుంది. వైద్య వృత్తిని పవిత్రంగా భావిం చిన డాక్టర్ బీసీరాయ్ జాతిపిత మహాత్మాగాంధీకి వ్యక్తిగత వైద్యుడిగా పని చేశారు. ప్రజలకు వైద్యం అందించడాన్ని జీవితాశ యంగా ఎంచుకున్నారు. బీహార్ రాష్ట్రంలోని బంకిపూర్‌లో ప్రకాష్ చంద్రరాయ్, అగోరకామినీదేవి దంపతులకు రాయ్ 1882 జులై 1న జన్మిం చారు. ఆయన 1906లో ఎల్ఎంఎస్ ఉత్తీర్ణుల య్యారు. 1908లో ఎమి పాసయ్యారు. 1911 లో ఎస్ఆర్సీపీ పరీక్ష, అదే సంవత్సరంలో ఎస్ఆర్సీపీ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. మాతృదేశానికి తిరిగొచ్చి గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ కలకత్తా యూనివర్శిటీ వైసఛాన్సలర్గా బాధ్యతలను నిర్వహించారు. 1922 నుంచి 1929 వరకు కలకత్తా మెడికల్ జర్నలుకు ఎడిటర్‌గా పనిచేశారు. 1929-30 సంవత్సరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు. 1931లో కలకత్తా కార్పొరేషన్‌గా మేయర్‌గా ఎన్నిక య్యారు. 1937-38లో ఐఎంఎ ప్రెసిడెంట్‌గా పని చేశారు. 1938లో బెంగాల్ ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1940లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రథమ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1941 నుంచి 1945 వరకు కలకత్తా యూనివర్శిటీకి వైస్ ఛాన్సులర్‌గా ఎన్నికయ్యారు. 1947లో ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. 1948 జనవరి 23న పశ్చిమబెంగాల్ ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1962 జులై 1న డాక్టర్ బి.దాన్‌చంద్రరాయ్ మృతి చెందారు. ఆయన జీవిత గమనంలోని అను క్షణం ప్రజా సేవకు ప్రాధాన్యతనిచ్చి మానవతావాదాన్ని చాటిన సేవా ప్రదాత డాక్టర్ బిసి రాయ్‌ని నేడు స్మరించుకుందాం. ఆయన అ డుగు జాడల్లో ప్రతి వైద్యుడి నడిచి ప్రజా సేవలో పాత్ర వహించాలని కోరుకుందాం.

ప్రభుత్వ వైద్య సేవలు రాష్ట్రానికే ఆదర్శం



నవతెలంగాణ-సంతోష్‌నగర్

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, తెలంగాణ విధాన పరిషత్ హైదరాబాద్ మలక్‌పేట్ ఎం.యన్ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. త్రీ లోక్ శ్యామ్ ఎం.డీ అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య సేవలు రాష్ట్రానికి ఆదర్శం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పటిష్టమైన చర్యలు చేపట్టామని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రులలో మెరుగైన వసతులు ప్రత్యేక వైద్య నిపుణులు ఉచిత వైద్యం అందుబాటులో ఉన్నప్పటికీ,10 డయాలసిస్ మిషనరీ, టీమినీహాబ్‌లతో ఈసీజీ, ఎ-క్సరే సేవలు అందుతున్నాయన్నారు. డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు బస్తీదవాఖాన వైద్యు ల సహకారంతో రోగులకు వైద్యం ఇక్కడ యూపీహెచ్ఎస్‌కు అందుతున్నాయన్నారు. టెలి మేడిసన్ ఆన్‌లైన్ ద్వారా యుపీహెచ్ఎస్ రోగులకు మలక్‌పేట్ ఏరియా ఆస్పత్రి వైద్య సహకారంతో సూచనలు సలహాలు అందిస్తున్నామన్నారు. ప్రతి శుక్రవారం యుపీఎస్ సమీపంలో ఉన్న దివ్యాంగులకు క్యాంపు నిర్వహించి సరియైన అవగాహన కల్పించి వారికి సర్టిఫికెట్ జారీ చేస్తున్నామన్నారు. సర్టిఫికెట్ ప్రభుత్వ పథకాలు అందించే వాటికి అర్హులుగా ప్రభుత్వం అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. గర్భిణులకు ప్రత్యేక స్కానింగ్ ద్వారా వైద్య నిపుణులు ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉంటారని, ఉచితంగా తల్లి బిడ్డ పూర్తి సంరక్షణ ఉండేలా అత్యంత వైద్యం సేవలు అందిస్తున్నామన్నారు. కేసీఆర్ కిట్ స్కీమ్ నవజాత శిశువులకు అవసరమైన అన్ని అంశాలను అందించడమే, సీఎం కేసీఆర్ కిట్ పథకం లక్ష్యమని, ప్రభుత్వ ఆసుపత్రిలో, తల్లి బిడ్డలకు ఆర్థికసాయం, ప్రభుత్వ ఆసు పత్రుల్లో ఎక్కువగా డెలి వరీలను ప్రోత్సహించడం, 16వస్తువులతో కేసీఆర్‌కిట్ అందజేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంస్థగత డెలివరీలను ప్రోత్సహించడం కూడా పథకం ఒక ప్రధాన లక్ష్యంలో ఒకటని చెప్పవచ్చున్నారు. కేసీఆర్ న్యూట్రీ షన్ కిడ్స్ గర్భిణులకు రక్షణ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. డీపీసీయూ యూనిట్ సేవలు, మహిళలకు తగిన మందులను అందజేసి తగు సూచనలు సలహాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రవాసాలు జరిగితే కేసీఆర్ కిట్‌తో పాటు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరుణాకర్ రావు, ఆర్ ఎం ఓ డాక్టర్ మల్లికార్జున అప్ప సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతి కోసమే దళితబంధు



నవతెలంగాణ-ఓయూ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళితుల అభ్యున్నత కోసం చేపట్టిన దళిత బంధు పథకాన్ని లబ్ధి పొందిన దళితులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం వచ్చి ఒక సంవత్సరం గడిచిన సందర్భంగా లబ్ధిదారులు అందరూ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి దళితులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితుబంధు మొదటి విడతలో లబ్ధి పొందిన తార్నాక డివిజన్ వాసులు సంతోషంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రెండో విడత దళిత బంధువులో మరింత ఎక్కువ మంది దళితులకు ఈ పథకం అందేలాగా చూస్తానని, ఈ దళిత బంధు కార్యక్రమం ఇక ముందు కూడా కేసీఆర్ కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్‌కు చెందిన దళితులు, అలాగే బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హెచ్‌పీవీ వ్యాక్సిన్ తో గర్భాశయ క్యాన్సర్ నివారణ



నవతెలంగాణ కంటోన్మెంట్

దేశవ్యాప్తంగా రొమ్ము క్యాన్సర్ తర్వాత గర్భాశయ క్యాన్సర్ కేసులు మహిళల్లో వెలుగు చూడడం రెండో స్థానంలో ఉన్నాయి. అయితే సరైన సమయంలో లక్షణా లను గుర్తించడం ద్వారా ఈ క్యాన్సర్ ను సులభంగా నివారించవచ్చు. గర్భాశయ క్యాన్సర్ ఎక్కువగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) తో సంబంధం కలిగి ఉంటుంది. అయితే ఈ వైరస్ ఎక్కువ కాలం తర్వాత బహిర్గతం కావడం వల్ల గర్భాశయ క్యాన్సర్‌కు కారణమవుతుంది. ఈ క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు వినియోగించాల్సిన వ్యాక్సిన్‌పై ప్రజల్లో అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని రేనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్, డైరెక్టర్ అండ్ చీఫ్ అఫ్ మెడికల్ ఆంకాలజీ విభాగం డాక్టర్ పాలంకి సత్య దత్తాత్రేయ చెబుతున్నారు. అందుకు సంబంధించింది. గారి మాటల్లో....

'సర్వైకల్ క్యాన్సర్ అంటే?

గర్భాశయ ముఖద్వారం (సర్విక్స్) వద్ద వచ్చే క్యాన్సర్‌ను సర్వైకల్ క్యాన్సర్ అంటారు. ఈ భాగం గర్భాశయానికి కింది భాగంలో ఉండే సన్నటి ప్రదేశం. పేరు కు తగ్గట్టు ఇది గర్భాశయ ముఖద్వారంలా పనిచేస్తుంది. ఇది గర్భాశయాన్ని యోని తో కలిపి ఉంచుతుంది. మిగతా అన్ని క్యాన్సర్‌లతో పోలిస్తే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను చాలా సులువుగా నివారించవచ్చు. క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించడం దీనికి ఉత్తమ పరిష్కారం. సర్వైకల్ క్యాన్సర్‌కు చికిత్స కూడా చాలా సులభం. దీన్ని ఎంత ముందుగా గుర్తిస్తే అంత తేలిగ్గా చికిత్స చేయించవచ్చు.

కారణాలు?

సర్వైకల్ క్యాన్సర్ ముఖ్యమైన కారణాల్లో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) ప్రధానమైనది. దాదాపు సగం జనాభా జీవితంలో ఏదో ఒక్క సమ యంలో హెచ్ పీవీ వైరస్‌ను కలిగి ఉంటారు. అయితే అందరిలోనూ ఇది సర్వైకల్ క్యాన్సర్‌కు దారితీయదు. కేవలం కొంత మందిలోనే క్యాన్సర్ ను కలగజేస్తుంది.

ఈ వైరస్ సెక్స్ ద్వారా ఒక్కరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. అయితే తక్కువ వయసులోనే సెక్స్‌లో పాల్గొనడం మొదలుపెట్టిన మహిళల్లో మొదలుకొని, ఎక్కువమంది భాగస్వాములతో సెక్స్ లో పాల్గొనే సందర్భాల్లో హెచ్‌పీవీ వైరస్ సోకే అవకాశం మరి ఎక్కువ.

పీరియడ్స్ మధ్య తేలికపాటి రక్తస్రావం లేదా చుక్కలు కనిపించడం సాధారణ ఋతు రక్తస్రావం కంటే ఎక్కువ లేదా ఎక్కువ సమయం ఉండటం మెనోపాజ్ తర్వాత రక్తస్రావం పొత్తి కడుపులో నిరంతరంగా నొప్పి హెచ్‌పీవీ వైరస్‌తో పాటు పొగతాగటం, ఎయిడ్స్, ఐదేండ్ల కంటే ఎక్కువ కాలం గర్భనిరోధక మాత్రలు వాడటం వంటివి కూడా సర్వైకల్ క్యాన్సర్ కు దారితీసే రిస్క్ ఫ్యాక్టర్స్ కొన్ని.

నివారణ ఎలా?

సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారణలో పాప్ స్మియర్ అనేది క్యాన్సర్ స్క్రీనింగ్‌కు ఉపయుక్తమైన పరీక్ష. 21 ఏండ్లు నిండిన మహిళలు మొదలుకొని, సెక్స్‌లో పాల్గొనడం ప్రారంభించి మూడేండ్లు దాటిన ప్రతి మహిళా తప్పనిసరిగా క్రమం తప్పకుండా పాప్ స్మియర్ పరీక్ష చేయించుకోవాలి. అంటే మహిళలందరూ క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం అవసరం.

హెచ్‌పీవీ వ్యాక్సిన్ అంటే?

శక్తివంతమైన వైరస్, బాక్టీరియాలను తట్టుకోవడానికి మన శరీరం "యాంటీబాడీస్"ను తయారుచేస్తుంది. అయితే హెచ్‌పీవీ వైరస్ విషయంలో మాత్రం మన శరీరం ఎలాంటి యాంటీబాడీస్ లను తయారు చేయదు. అందువల్ల ఒక్కసారి ఇన్ఫెక్షన్ వస్తే అది జీవితాంతం ఉండిపోతుంది. అది సర్వైకల్ క్యాన్సర్‌కు దారితీయవచ్చు. హెచ్ పీవీ వ్యాక్సిన్ ఇప్పించడం వల్ల అది శరీరంలో యాంటీబాడీస్‌ను తయారుచేసి హెచ్ పీవీ వైరస్ నుంచి శరీరాన్ని కాపాడుతుంది. హెచ్‌పీవీ వ్యాక్సిన్ యోని క్యాన్సర్, గర్భాశయం ముఖద్వారం వద్ద వచ్చే క్యాన్సర్లను నివారిస్తుంది. అమెరికన్ క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్ వారి సిఫార్సు ప్రకారం 11 ఏండ్లు నిండిన ప్రతీ ఆడపిల్లకు హెచ్ పీవీ వ్యాక్సిన్ ఇప్పించాలి. అయితే తొమ్మిదేండ్లు నిండిన వారి నుంచి 18



ఏండ్ల వరకు ఉండే ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇప్పించవచ్చు. ఈ వ్యాక్సిన్ 6 నెలల వ్యవధిలో మూడు సార్లు ఇప్పించాలి. దీనివల్ల సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించవచ్చు. రెగ్యులర్ స్క్రీనింగ్, వ్యాక్సినేషన్ తో గర్భాశయ క్యాన్సర్ ప్రమా దాన్ని తగ్గించవచ్చు. సర్వైకల్ క్యాన్సర్ మెరుగైన ఫలితం కోసం అవకాశాలు ముందస్తుగా గుర్తించడం మరియు సకాలంలో చికిత్స చేయడం ఎంతో ముఖ్యం.

డాక్టర్ పాలంకి సత్య దత్తాత్రేయ

డైరెక్టర్ అండ్ చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్
రెనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్ కారానా, సికింద్రాబాద్.

పనులు పరిశీలన

(పనులు పరిశీలిస్తున్న హేమ) స్లాగ్: - %జౌశీతీఎ

నవతెలంగాణ-ఓయూ

సీతాఫలమండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రోడ్‌లో జరుగుతున్న సీవరేజ్ పనులను శుక్రవారం సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ పరిశీలించారు. సీతాఫలమండి మెయిన్‌రోడ్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు జరుగుతున్న పనుల పరిశీలన అనంతరం ఆమె మాట్లాడుతూ డ్రయినేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అన్విత్, పాల్గొన్నారు.

'సంధాన యోగ' ద్వారా చికిత్స భాస్కరా హాస్పిటల్స్ ప్రత్యేకత






- శస్త్ర చికిత్స అవసరం లేకుండా మందుల ద్వారా తగ్గించడం ఇక్కడి ప్రత్యేకత


నవతెలంగాణ-కూకట్‌పల్లి

కీళ్లనొప్పుల, జాయింట్, తుంటి, షోల్డర్ వంటి ఎముకల సమస్యలకు శస్త్ర చికిత్స లేకుండానే మందుల ద్వారా తగ్గించడంలో ప్రత్యేక హాస్పిటల్ భాస్కరా హాస్పిటల్స్. కూకట్ పల్లి ఫేస్ వన్ లోని భాస్కరా హాస్పిటల్స్ డైరెక్టర్ భాస్కర్ యాదవ్, డాక్టర్ భరత్ మాట్లాడుతూ సందాన యోగ అనే ప్రక్రియ ద్వారా కాళ్ళు, చేతులు, బ్యాక్ బోన్, ఎల్బో ఫ్రాక్చర్ లు ఏవైనా ఎముకల ఫ్రాక్చర్‌లను సంధాన యోగ అనే ప్రక్రియ ద్వారా కేవలం మందులు వాడి శస్త్ర చికిత్స అవసరం లేకుండా నయం చేయడం తమ హాస్పిటల్ ప్రత్యేకత అని తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, మెట్ పల్లిలో 30 ఏండ్ల క్రితం ప్రారంభమై ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలందిస్తూ, అర్తోపెడిక్ వైద్యంలో అవసరమైతేనే తప్ప సర్జరీ చేస్తూ, సాధ్యమైనంత వరకు మందులతోనే నయం చేస్తూ రోగులకు సేవలందిస్తున్నామని తెలిపారు. భీమ్ గల్, కూకట్ పల్లి ఆల్విన్ కాలనీలో హాస్పిటల్స్ ప్రారంభించి, కేవలం అర్తో పెడిక్ డాక్టర్స్ మాత్రమే కాకుండా యురాలజీ, గైనకాలజిస్ట్, జనరల్ ఫిసిషియన్ ప్రత్యేక వైద్యుల ద్వారా అన్ని రకాల వ్యాధులను నయం చేస్తున్నట్టు తెలిపారు. హాస్పిటల్‌ను ప్రారంభించిన అనతి కాలంలోనే ఆల్విన్ కాలనీ, జగద్గిరిగుట్ట, ఎల్లమ్మ బండ ప్రాంత వాసులకు చేరువై, అతి తక్కువ రుసుముతో అన్ని రకాల వ్యాధులను నయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని తెలిపారు.









మెరుగైన వైద్య సేవలకు నిరంతరం కృషి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ నిరంతర కృషి చేస్తుందని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు. రాష్ట్రంలోనే వైద్య, ఆరోగ్యశాఖను ప్రథమ స్థానంలో నిలిపేందుకు వైద్యశాఖ అధికారులు నిరంతరంగా తమ విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య శాఖలో మెరుగైన ఫలితాలు సాధించినట్టు చెప్పారు. జిల్లాలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అల్వాల్‌లో సుమారు రూ.900 కోట్లతో టిమ్స్ హాస్పిటల్ భవనానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. జిల్లాలో 118 బస్తీ దవాఖానలకుగాను 100 బస్తీ దావకణాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మిగతా 18 త్వరలో పూర్తి చేస్తామన్నారు. 47 పల్లె దవాఖానలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లాలో 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 24 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు 117 రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకునే విధంగా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మేడ్చల్ జిల్లాలో ప్రజల సహకారంతో వైద్యశాఖను మరింతగా అభివృద్ధి చేసేందుకు తమ శాఖ నిరంతరాయంగా పని చేస్తుందన్నారు. జిల్లాలోని డాక్టర్లు, మెడికల్ సిబ్బంది కష్టపడి పనిచేసి, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నామని తెలిపారు. కరోనా సమయంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు ఎనలేని సేవలు అందించిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించేలా ప్రభుత్వ హాస్పిటల్స్‌ను తీర్చిదిద్దారని తెలిపారు. అవార్డులు రావడం బాధ్యతను పెంచినట్టు చెప్పారు. మేడ్చల్ జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రజలకు సేవలు అందించినందుకు గాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి, దేశ స్థాయిలో రెండో బహుమతి అందుకున్నట్టు తెలిపారు. మేడ్చల్ జిల్లా ప్రజలకు సేవ చేసినందుకు అవార్డు రావడంతో తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.

79వ రోజుకు 'ప్రగతి యాత్ర'

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో "ప్రగతి యాత్రలో భాగంగా 79వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా శివారెడ్డి నగర్, వెంకన్న హిల్స్ 1,2 లో పాద యాత్ర చేస్తూ పూర్తి చేసిన అభివృద్ధి పనులను పరిశీలించి, మిగిలిన చిన్న పాటి పనులను తెలుసుకున్నారు. శివారెడ్డి నగర్‌లో రూ.97 లక్షలతో కల్వర్టు, సీసీ రోడ్డు, డ్రయినేజీ పనులు పూర్తి, వెంకన్న హిల్స్ ఫేస్ -1 లో రూ 1.80 కోట్లతో మంజీరా నీటి సరఫరా, డ్రయినేజీ, సీసీ రోడ్లు పూర్తి, వెంకన్న హిల్స్ ఫేస్ -2 లో రూ.కోటితో మంజూరు నీటి సరఫరా, సీసీ రోడ్లు, భూగర్భ డ్రయినేజీ పనులు పూర్తి చేసినందుకు కాలనీల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మంగళ హారతులతో ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం కాలనీల అభివృద్ధికి కృషి చేసినందుకు కాలనీవాసులందరూ ఎమ్మెల్యే వెంటే ఉంటామని హామీనిచ్చారు. మిగిలి ఉన్న చిన్నపాటి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. వాటిని త్వరలోనే పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పట్టించుకోని అనేక బస్తీలు, కాలనీల్లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేక దృష్టి సారించి రూ.కోట్ల నిధులను వెచ్చిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పూర్తి చేస్తున్నమని చెప్పారు.



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి కాలనీ, బస్తీ రూపు రేఖలు మారుతున్నాయన్నారు. సంక్షేమ సంఘాలు ఇదే ఐక్యతతో ఉంటూ అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీఎం శ్రీధర్ రెడ్డి, ఈఈ కృష్ణ చైతన్య, డీఈఈ భానుచందర్, ఏఈ సురేందర్ నాయక్, శివారెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు, జనరల్ సెక్రెటరీ గోవింద్, వెంకన్న హిల్స్ ఫేస్ - 1 ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మురళి, వెంకన్న హిల్స్ ఫేస్ - 2 ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ సుభాష్, వార్డ్ సభ్యులు, బీఆర్ఎస్ డివిజన్ సీనియర్ నాయకులు, సంక్షేమ సంఘాల కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



60 ఏండ్లలో జరగని అభివృద్ధి తొమ్మిదేండ్లలోనే చూపించాం


- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణలో 60 ఏండ్లలో జరగని అభివృద్ధి తొమ్మిదేండ్లలోనే చేసి చూపించాం అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్‌తో కలిసి రూ.3 కోటా 33 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. పలు సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులు, వరద నీరు, డ్రయినేజీ నిర్మాణ పనుల కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. నేడు డ్రయినేజీ వ్యవస్థను ప్రక్షాళన చేసుకుంటూ వస్తున్నామనీ, దీనికి కొంత సమయం పట్టినా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిధులకు ఎక్కడా కొరత రాకుండా హైదరాబాద్ మహానగాన్ని ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని డివిజన్లలో డ్రయినేజీ వ్యవస్థలను మెరుగుపరిచే దిశగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు డీఈ బాలకృష్ణ, అరవింద్ రావు, అల్వాల్ అనిల్ కిషోర్, బీఆర్ఎస్ నాయకులు ఉదయ్ యాదవ్, కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, ఎన్.నర్సింగ్ రావు, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, సెక్రెటరీ హరినాథ్, మహిళా ప్రెసిడెంట్ లలిత, బీసీ సెల్ ప్రెసిడెంట్ మట్టి శ్రీనివాస్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బుర్రి యాదగిరి, మైనార్టీ ప్రెసిడెంట్ జహంగీర్, బాల్‌రాజ్, గణేష్, నాగేష్, ఐలేష్, కమల, పద్మలత, సరోజ, సుమ, దేవి సంతోషి, శివ, రాజు, అరుణ్ పాల్గొన్నారు.

తక్కువ ఫీజుతో మెరుగైన వైద్యమే లక్ష్యం

- పల్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రవికుమార్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అన్ని వర్గాల ప్రజలకు తక్కువ ఫీజుతో మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని పల్స్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రవికుమార్ అన్నారు. శనివారం డాక్టర్స్ డేను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ (హెచ్‌పీ గ్యాస్ కార్యాలయం రోడ్డు) పరిధి పట్వారీనగర్ కాలనీలోని ఆస్పత్రి ఛాంబర్‌లో ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. మానవసేవయే మాధవసేవ అనే లక్ష్యంతో తాను డాక్టర్ వృత్తిని చేపట్టినట్టు తెలిపారు. రెండున్నర దశాబ్దాల క్రితం చింతల్ ప్రధాన రహదారితోపాటు ఇక్కడ ఈ ప్రాంతంలో హాస్పిటల్‌ను ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందుతున్నట్టు తెలిపారు. అతి తక్కువ ఖర్చులతో రోగులకు అవసరమయ్యే వైద్య పరీక్షలు (టెస్టులు) నిర్వహిస్తూ ఫ్రెండ్లీ వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. కృషితో నాస్తి దుర్భిక్షం అనే నానుడిని సార్థకత చేయాలనే తపనతో పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో హాస్పిటల్ నెలకొల్పినట్టు తెలిపారు. కంటికి రెప్పలా కాపాడి వారి దీవెనలతో దినదినాభివృద్ధి చెందుతున్నామన్నారు. తమ హాస్పిటల్‌లో జనరల్ మెడిసిన్, జనరల్ లాప్రోస్కోపిక్ సర్జరీ, డయాబెటిక్స్, జాయింట్స్ రీప్లేస్మెంట్, పెడియాట్రిక్స్ న్యూనాటాలజీ, గైనకాలజీ, ఇన్ ఫెర్టిలిటీ ఈఎన్టీ, ఆర్థోపెడిక్ డెర్మటాలజీ, కాస్మటాలజీ, పోడియా ట్రిక్స్, ఫుడ్ కేర్, రేడియాలజీ, పల్మనాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, నెఫ్రాలజీ, రుమటాలజీ, న్యూరో సర్జరీ, స్పైన్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీతోపాటు అధునాతన సిటీ స్కాన్, టూ డీ ఈకో, డిజిటల్ ఎక్స్రే ఈసీజీ సోనోగ్రఫీ ఐసీయూతోపాటు అనుభవజ్ఞులైన వైద్యులు, స్టాఫ్ నర్స్ 24 గంటల పాటు వైద్య సేవలు అందిస్తున్నమన్నారు. విశాలమైన ఆపరేషన్ గదితో పాటు 100 పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వైద్యం అందిస్తున్నామన్నారు.

మధుమేహ వ్యాధిగ్రస్తులు పాటించాల్సిన జాగ్రత్తలు

మధుమేహం సోకిన (షుగర్) వారు గుడ్డు తెల్లని సోన మాత్రమే తినాలి. లోపలి పచ్చ నీలం తినకూడదు. చికెన్ వారానికి 75 గ్రాములు మాత్రమే తీసుకోవాలి. చేపలు వారానికి రెండు, మూడు ముక్కలే తినాలి. మేక మాంసం తినకూడదు. మద్యం తీసుకోకూడదు. మంచి నూనె రిఫండ్ ఆయిల్ వారానికి నాలుగైదు స్పూన్లు వాడాలి. జొన్న రొట్టెలు, రాగి జావా, రాగి మాల్ట్, షుగర్ లేకుండా టి తప్పక తీసుకోవాలి.

తినకూడని పదార్థాలు-వాటి వల్ల వచ్చే అనర్థాలు

చక్కెర, బెల్లం, స్వీట్లు, తేనె, ఐస్‌క్రీమ్స్, కూల్ డ్రింక్స్, చాక్లెట్స్, పిజ్జా, బర్గర్స్, కేక్స్, సమోసా, కాజు, పిస్తా, ఖర్జూర, బేకరీ ఐటమ్స్, అతినూనె పదార్థాలతోపాటు సీతాఫలం, సపోటా, అరటి పండ్లు, ఆపిల్స్, కొబ్బరి తినకపోవడం చాలా ఉత్తమం.

తినాల్సిన పండ్లు-వాటి వల్ల జరిగే మేలు

ఏదైనా ఒక పండు జామ, బొప్పాయి, దానిమ్మ, పుచ్చపండు, కమలపండ్లు, బత్తాయి, కీర, క్యారెట్, బీట్‌రూట్, అల్లనేరేడు పండ్లు మాత్రమే తినాలి. వీటితోపాటు మెంతి పొడి రెండు స్పూన్లు, కాకర కాయ రసం మూడు స్పూన్లు తీసుకోవాలి. దీంతోపాటు 45 నిమిషాలు వాకింగ్ చేయాలి. (ఉదయం లేక సాయంత్రం) ఫిజికల్ వ్యాయామం చేయాలి. కావాల్సిననంత నిద్రపోవాలి. ఇవి పాటిస్తే ఆరోగ్యమే మహా భాగ్యంగా జీవిస్తామని ఆయన స్పష్టం చేశారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



నవతెలంగాణ-సంతోష్‌నగర్

వైద్యరంగంలో డబ్బులే పరమాధికారం కాకుండా ప్రజా ఆరోగ్యన్ని కాపాడమే తమ లక్ష్యమని శ్రీ రోహిణి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బి.ఎస్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. డాక్టర్ డే సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. ముందుగా వైద్యులందరికీ డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని శ్రీ రోహిణి హాస్పిటల్ 1993 నుంచి నిరుపేద ప్రజలకు తక్కువ ధరలతో అందుబాటులో ఉంటుందని తెలిపారు. రెండు అనాథ ఆశ్రమాలకు ఉచిత సర్వీస్‌ను 20 ఏండ్ల నుంచి అందిస్తున్నామనీ, అందులో భాగంగా పాలి క్లినిక్, ఎక్స రే, ఈసీజీ, అల్ట్రాసౌండ్, స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్, వికలాంగులకు ఉచితంగా సేవలు అందజేస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారిలో మనో ధైర్యాన్ని నింపుతున్నామన్నారు. ప్రజలందరి సహకారంతో సమన్వయం సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు.



పెండింగ్ పనులపై అధికారులతో కార్పొరేటర్ సమావేశం

నవతెలంగాణ-కూకట్‌పల్లి

రోడ్లు, డ్రయినేజీ లైన్‌ల పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో సమావేశమై వాటి గురించి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జీహెచ్ఎంపీ రోడ్డులు, జల మండలి అధికారులతో కార్పొరేటర్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. ఈ సందర్భంగా ఇరు శాఖల అధికారులతో మాట్లాడి, డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న, పనులు జరుగుతున్న, నూతంగా నిర్మించే డ్రయినేజీ లైన్‌లు, రోడ్లకు సంబంధించిన అంశాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, డీజీఎం వెంకటేశ్వర్లు, ఏఈ శ్రావణి, మ్యానేజర్ ఝాన్సీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, డివిజన్ ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్, శివరాజ్‌గౌడ్, భాస్కర్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్ పాల్గొన్నారు.

సేవకు ప్రతిరూపం డాక్టర్లు

- సుప్రజ హాస్పిటల్ ఎండీ శిగ విజయకుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సేవకు ప్రతిరూపం డాక్టర్లు అని సుప్రజ హాస్పిటల్ ఎండీ శిగ విజయకుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో డాక్టర్స్ డే కి విశిష్ట స్థానం ఉందన్నారు. డాక్టర్ బీధాన్ చంద్ర రాయ్ ఆరోగ్య రంగానికి చేసిన సేవలకు నివాళులర్పించేందుకు 1991 జులై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం మొదటిసారి జరుపుకున్నారని తెలిపారు. డాక్టర్ బీసీ రాయి జన్మదినం మర ణించిన రోజు ఒక్కడే అవ్వడం యాదృచ్ఛికం అన్నారు. డాక్టర్ బిదన్ చంద్ర రాయ్ సుప్రసిద్ధ వైద్యుడు, విద్యావేత్త, స్వతంత్ర సమరయోధుడు, సామాజిక కార్యకర్త, రాజకీయవేత్త అనీ, అతను 1948 నుంచి 1962 వరకు 14 ఏండ్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఫిబ్రవరి 4, 1961న అతను అత్యున్నత భారతీయ పౌర పురస్కారం భారతరత్న అందుకున్నాడని తెలిపారు. అతను తన జీవితాన్ని ప్రజలకు ఇచ్చాడనీ, చాలామంది వ్యక్తులకు చికిత్స చేశాడనీ, మిలియన్ల మందికి స్ఫూర్తిని ఇచ్చాడనీ, ఆయన మహాత్మాగాంధీకి వ్యక్తిగత వైద్యుడిగా పని చేశారని గుర్తు చేశారు.

నిస్వార్థ సేవకులు డాక్టర్లు



కరోనా దెబ్బకు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. వైరస్ బారిన పడిన ఎంతోమంది జీవితాలు చిన్నాభిన్నమై కోట్లాదిమంది నిరాశ్రయులయ్యారు. పేదోడి నుంచి సంపన్నుడి వరకు ప్రతి ఒక్కరూ కరోనా అంటేనే పడలిపోయారు. ఈ తరుణంలో డాక్టర్లు, నర్సులు మాత్రమే రోగులకు చికిత్స అందించాలంటే వైద్య వృత్తి గొప్పతనం ఏంటో అర్థం చేసుకోవచ్చు. లక్షలాదిమందికి కరోనా వైరస్ సోకింది. వీరిలో సుమారు వేలమంది డాక్టర్లు సిబ్బంది తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ రోగులకు దగ్గరగా ఉంటూ చికిత్స అందించారు. ఇందులో డాక్టర్లు కొంతమంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్యం అందిస్తూ ప్రాణాలు విడిచారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రాణాలను కాపాడేందుకు అంకిత భావంతో పని చేస్తున్నారు. ఈ ప్రత్యేక రోజున ప్రతి డాక్టర్ వారు చేస్తున్న కృషికి అభినందనలు, కృతజ్ఞతలు తెలపాలి అన్నారు.

వైద్య వృత్తికి ఎంతో ప్రాధాన్యత



- వైద్యుల సేవలు మరువలేం
- డాక్టర్ నాగేందర్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

సేవకు ప్రతిరూపం డాక్టర్లు అని డాక్టర్ నాగేందర్‌రెడ్డి అన్నారు. డాక్టర్స్ డే సంద ర్భంగా అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. సమాజంలో వైద్య వృత్తికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. సమాజానికి విద్య, వైద్యం రెండు కండ్లు అయితే ఆరోగ్యం విషయంలో చూస్తే డాక్టర్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అనారోగ్యంగా ఉంటే చాలు డాక్టర్స్ దగ్గరికి పరిగెడతాం.. ఆ సమయంలో వారినే నమ్ము కుని ఆరోగ్యాన్ని కాపాడాలని వేడుకుంటాం.. ఆరోగ్యాన్ని మించిన ఆనందం మరొకటి లేదన్నారు. ఆరోగ్యాన్ని కాపాడే వారే వైద్యులు అనీ, అందుకే వైద్యో నారాయణ హరి అని అంటారని తెలిపారు. జబ్బులు మొదలుకుని ప్రమాదాలు జరిగినప్పుడు వైద్యులే తిరిగి ప్రాణాలు పోస్తారని తెలిపారు. నిజానికి ప్రప ంచంలో వైద్య వృత్తికి ఎంతో గుర్తింపు, గౌర వం ఉందనీ, రోగి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు నిరంతరం కృషి చేస్తారని తెలి పారు. ముఖ్యంగా ఉదయం మొదలు రాత్రి పడుకునే వరకు అవసరమైతే పడుకునే సమయంలోనూ ఎప్పుడు ఏ సమయంలో నైనా సరే రోగులకి సేవ చేయాల్సి ఉంటుం దనీ, ఇలాంటి పరిస్థితిని కూడా వారు నిర్వర్తి స్తూ రోగి ప్రాణాలను కాపాడుతుంటారనీ, అలాంటి గొప్ప వృత్తి అన్నారు. కరోనా నేపథ్యంలో యావత్ ప్రపంచ డాక్టర్లుకు సలాం చేసిందనీ, కరోనా సమయంలో డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది చేసిన కృషి మరువలేనిది అని కొనియాడారు.

నగరం వైపు దేశ, విదేశీయుల దృష్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజారోగ్య పరిరక్షణ, వైద్య ఆరోగ్యరంగం అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పటిష్ఠమైన చర్యలతో రాష్ట్రం ఆరోగ్య తెలంగాణగా అవతరించింది. ప్రత్యేక తెలంగాణలో వైద్యారోగ్య రంగం ఎంతో పురోగతిని సాధించింది. నాటి ఉమ్మడి పాలనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే కరువయ్యాయి. నేడు తెలంగాణలో జిల్లాకో వైద్య విద్యా, పారా మెడికల్, నర్సింగ్ కాలేజీలు, ఆస్పత్రులు వెలుస్తున్నాయి. ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రులను మరింత ప్రోత్సాహిస్తున్నారు. రాష్ట్రం వైద్యారోగ్యరంగంలో సాధించిన ప్రగతి దేశంలోని ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. నగరంలో అన్ని సదుపాయాలు ఒకే చోట లభిస్తుండటంతో దేశవిదేశీయుల దృష్టి నగరం వైపే మళ్లింది.

టక్కుమని గుర్తు వచ్చేదే నగరం

అత్యవసర, ప్రాణాపాయ, క్లిష్ట సమయంలో మెరుగైన వైద్యం కోసం ఇతర జిల్లాకు చెందిన వారికే కాకుండా, ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి వైద్యసదుపాయాలు కావాలంటే టక్కుమని హైదరాబాద్ గుర్తు వస్తుంది. ఇది ఇప్పటి చరిత్రకాదు. ఏవైద్య సేవలు అసరమైనా ఆది నుంచి పేషెంట్లు, వారి బంధువులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని హడావుడిగా రాత్రికి రాత్రి హైదరాబాద్‌కు వస్తున్నారు. ఆలా వచ్చిన వారికి ముఖ్యంగా గాంధీ, ఉస్మానియా, నీమ్స్, నీలోఫర్, ఫివర్ ఆస్పత్రులతోపాటు ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక వైద్యశాల, తదితర ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులకు టక్కుమని గుర్తు వచ్చేవి. కానీ ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత వైద్య రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అభివృద్ధి చెందాయి. ఇప్పటికే దేశ విదేశాలనుంచి ఆరోగ్య పరీక్షలు ప్రత్యేక వైద్యం కోసం హైదరాబాదుకు తరలి వస్తున్న నేపథ్యంలో తెలంగాణ మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దుకుంది. ఈ క్రమంలో నాణ్యమైన వైద్య సేవలు, వైద్య సదుపాయాల విస్తరణ, నిరంతర పర్యవేక్షణతో అత్యాధునిక వైద్య సేవలు అందుతుండటంతో దేశవిదేశాలల్లోని పేషంట్ల దృష్టి నగరం వైపు మళ్లిందనడంలో సందేహం లేదు.

ఆహారపు అలవాట్లు, ఒత్తిళ్ళతో నెలసరి సమస్యలు





డాక్టర్ సౌమ్య కటకం
ఎంబీబీఎస్,డీ ఎన్ బీ, (ఓబీజీ)
ఎఫ్ఎంఏఎస్,సీఐఎంపీ
మిరాకిల్ హాస్పిటల్, పీర్జాదిగూడ


నవతెలంగాణ-బోడుప్పల్:

మహిళలలో సాధారణంగా నెలసరి సమస్యలు, యోని ఇన్ఫెక్షన్, మూత్రం ఇన్ఫెక్షన్ లాంటి సమస్యలు వస్తుంటాయి. వాటిని ఈ క్రింది విధంగా కొంతమేరకు అధిగమించవచ్చు. నెలసరి సమస్యలు ఈ మధ్య కాలంలో యుక్త వయస్సులో ఉన్న వారికి ఎక్కువగా రావడానికి గల ముఖ్య కారణం ఆహారపు అలవాట్లు, ఒత్తిడి లాంటివి కారణంగా చెప్పవచ్చు, అయితే అలాంటి సమస్యలు అధిగమించడానికి గాను

ఆరోగ్యకరమైన ఆహారం,రోజు అరగంటకు పైగా వ్యాయామం, ఒత్తిడి తగ్గించుకోవడం వలన కొంతవరకు నెలసరి సమస్య నుండి బయట పడవచ్చు. మహిళలలో తెల్లబట్ట అవడం అనేది సర్వసాధారణంగా ఉంటుంది అయితే దీని వలన దురద,వాసన లాంటి సమస్యలు ఉన్నప్పుడు ఖచ్చితంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.అదే విధంగా మూత్రాశయ ఇన్ఫెక్షన్ పురుషులలో కంటే మహిళలలో ఎక్కువగా ఉండడానికి కారణం మూత్ర విసర్జన చేయకుండా ఎక్కువ సేపు ఉండడం లాంటి సమస్యలు కూడా కారణం కావచ్చు. అదే విధంగా రోజుకు 3 నుండి4 లీటర్ల నీరు తాగేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలాంటి చిన్న చిన్న పనులు చేయడం ద్వారా పెద్ద ఇబ్బందులు రాకుండా చూసుకోవచ్చు.

వైద్య వృత్తి దైవంతో సమానం

డీఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-హాయత్ నగర్

వైద్య వృత్తి దైవం తో సమానం అని రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వర రావు పేర్కొన్నారు.డాక్టర్స్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వైద్య సిబ్బంది నిరంతరం ప్రజల ప్రాణాలు కాపాడడం కోసం శాయశక్తుల కృషి చేస్తున్నామని గుర్తు చేశారు.ప్రాణాలు కాపాడే విషయం లో పేద,ధనిక,కులం,మతం అనే తేడా లేకుండా సేవ చేసేది వైద్యులు మాత్రమే అని సూచించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కళ్లెం పెంట రెడ్డి జ్ఞాపకార్థం తరగతి గది నిర్మాణం

నవతెలంగాణ-హాయత్ నగర్

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని అరుణోదయ నగర్ లో నిర్మించిన కాలనీ మొదటి అంతస్తు ను ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులచే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరులు కళ్లెం చెన్నారెడ్డి , కళ్లెం శంకర్ రెడ్డి,కుమారులు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, కళ్లెం జైవర్ధన్ రెడ్డి, స్నేహితులు, కాలనీ వాసులు , భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తమా అంతం... కాలుష్య నివారణతోనే సాధ్యం

శ్వాస ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ ఆస్తమా వైద్య నిపుణులు డాక్టర్ వీరపనేని విష్ణున్ రావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రస్తుత సమాజంలో ఆస్తమా వ్యాధికి కాలుష్యమే అత్యధికంగా కారణమవుతుందని శ్వాస ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ ఆస్తమా వైద్య నిపుణులు డాక్టర్ వీరపనేని విష్ణున్ రావు అన్నారు.సింహ భాగం ఆస్తమా పిల్లల్లో మొదలవుతుందని, జీన్స్ లో లేని వారికి కూడా ఆస్తమా వ్యాపించడానికి కాలుష్యమే ప్రధాన కారణమవుతుందన్నారు.ప్రపంచ వ్యాప్తంగా కాలుష్యం కారణంగా ప్రతి ఏడాది 70 లక్షల మంది మృతి చెందుతున్నట్లు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ లెక్కలు చెబుతుందని గుర్తు చేశారు.ఆస్తమా వ్యాధికి ఇండోర్, అవుట్ డోర్ కాలుష్యాలే కారణమవుతున్నాయన్నారు.కాలుష్యాన్ని కంట్రోల్ చేసే మూల కారణాలను అన్వేషించవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు.అందుకోసమే జాతీయ స్థాయి సేవా సంస్థల సహకారంతో రాష్ట్రంలో శ్వాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ క్లబ్ ను ఏర్పాటు చేసి 'డాక్టర్స్ ఫర్ క్లీన్ ఎయిర్' ఉద్యమాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఆస్తమా వ్యాధికి అడ్రస్ గా మారే కాలుష్యానికి ఇంట్లో అనుసరించే విధానాలే కారణమవుతున్నాయని, ఇంట్లో దేవుళ్ళ వద్ద వెలిగించే అగరవత్తులు, సాంబ్రాణి పొగలు, కర్పూరం బిళ్లల నుంచి వెలువడే వాయువుల కారణంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అత్యధికంగా వ్యాపిస్తాయన్నారు.అలాగే బాత్రూముల్లో, వంట గదుల్లో సువాసనల కోసం ఏసీ, కూలర్లలో కలిపే కెమికల్స్ తో ఆస్తమా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

సాధారణ ఫీజులతో మెరుగైన దంత వైద్య సేవలే లక్ష్యం

- డాలర్ స్మైల్స్ దంత వైద్యశాల దంత వైద్య నిపుణులు డాక్టర్ సిద్ధంరెడ్డి బిందుప్రియ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అన్ని వర్గాల ప్రజలకు సాధారణ ఫీజులతో మెరుగైన దంత వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని డాలర్ స్మైల్స్ దంత వైద్యశాల దంత వైద్య నిపుణులు డాక్టర్ సిద్ధంరెడ్డి బిందుప్రియ అన్నారు. శనివారం డాక్టర్స్ డే పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ (హెచ్ఎంటి మెయిన్ రోడ్)బస్ స్టాప్ సమీపంలో గల "డాలర్ స్మైల్స్ దంత వైద్యశాల" ఆస్పత్రి కార్యాలయం లో శుక్రవారం ఆమె నవ తెలంగాణతో మాట్లాడారు. సామా న్యులకు సైతం కార్పొరేట్ స్థాయి దంత వైద్యం అత్యాధునిక టెక్నాలజీ గల మిషనరీతో అందుబాటులో ఉండే విధంగా చూస్తున్నామన్నారు. మానవ సేవయే మాధవసేవ అన్న నానుడిని సార్ధకత చేస్తూ ఈ దంత వైద్యశాల నెలకొల్పడం జరిగిందన్నారు. తమ డాలర్ స్మైల్స్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో గత కొన్నేండ్లుగా పరిసర ప్రాంతాలలో, పాఠశాలల్లో ఉచిత దంత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతోమందికి చికిత్సలు చేయడం జరిగిందన్నారు.



నోటి శుభ్రత.. ఆరోగ్యానికి భద్రత

పళ్ళ నిర్లక్ష్యంతో చాలా ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఆమె మాట్లాడుతూ నోటి సమస్య కారణంగా ప్రతీ మనిషి రెండు విధాలుగా ఇబ్బంది పడతారని.. మొదటిది సాధారణ ఇన్ఫెక్షన్ అయితే రెండవది ఆహారం తీసుకోకపోవడమన్నారు. ఈ రెండింటి వల్ల హార్ట్ ఎటాక్ ,డయాబెటిస్, థైరాయిడ్, వంటి పలు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు (పరిశోధకులు) వెల్లడించారన్నారు.

ప్రశ్న: దంత సమస్యలు తలెత్తితే ఎంత తొందరగా వైద్యులను సంప్రదించాలి

డాక్టర్ : ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యులను సంప్రదించడం వల్ల వ్యాధి (సమస్య) నిర్ధారణ ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన సమయానికి సరైన వైద్యం చేసుకోగలమన్నారు.

ప్రశ్న: పిల్లలకు కూడా దంత సమస్యలు వస్తాయా ..పాల పళ్ళకి కూడా వైద్యం అవసరమా?

డాక్టర్ : పిల్లల్లో ఈసీసీ విరిగిన పళ్ళకి వైద్యం తప్పనిసరి. వాటిని నిర్లక్ష్యం చేసి వదిలేస్తే ఇన్ఫెక్షన్ ఎక్కువైపోయి తీవ్రమైన నొప్పి , వాపుతో పిల్లలు ఇబ్బంది పడడమే కాకుండా శాశ్వత పళ్ళకి సరైన పద్ధతిలో అమర్చబడలేవన్నారు.

మౌత్ వాష్ చేయడం వల్ల నోట్లో టూత్ బ్రష్ వెళ్లలేని ప్రాంతాల్లో దంతాలను శుభ్రం చేయడానికి ఉపయోగపడుతుంది.

ఆహారం తిన్న ప్రతిసారి నోట్లో నీళ్లు వేసుకుని రెండు నిమిషాల పాటు పుక్కిలించడం తప్పనిసరి.

మౌత్ వాష్ చేసుకోవడం వల్ల బ్యాక్టీరియా, వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్ కూడా నివారించవచ్చు అన్నారు.

ఇవి మాత్రమే కాకుండా ఆహార నియమాలు పాటిస్తూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత పరీక్షలు చేయించుకుంటే దంతాలకు నో టెన్షన్ అన్నారు.



ప్రశ్న: లేకపోయినా పళ్ళ సమస్యలు ఉంటాయా?

డాక్టర్ :మనిషి పళ్ళన్ని ఒకేలా ఉండకపోయినా అన్నింటిలో మూడు పొరలు ఉంటాయి. పై పోరని ఎనామిల్, మధ్యలో పొరని డెంటిన్, మూడో పొరని పల్ప్ అని అంటారు. ఎనామిల్ పొరలో ఇన్ఫెక్షన్ లేదా పుచ్చు ఉన్నప్పటికీ మనిషికి ఎలాంటి సమస్యలు ఉండకపోవచ్చు. కానీ ఆ ప్రభావం మధ్యలోని డెంటిన్ కు చేరిన తర్వాత సెన్సిటివిటీ, ఆహారం ఇరుక్కుపోవడం తెలుస్తుంది. దీని ప్రభావం పల్ప్‌లోకి చేరిన తర్వాతే నొప్పి ప్రభావం తెలుస్తుంది.

ప్రశ్న:పుచ్చు ఒక పన్ను నుండి పక్క పన్నుకి పాకే అవకాశం ఉంటుందా?

డాక్టర్ : పుచ్చు పళ్ళ వ్యాధి ఒక పంటి నుండి ఇంకొక పంటికి సోకడం అనేది అపోహ మాత్రమే. సరైన పద్ధతిలో పళ్ళను శుభ్రం చేయకపోవడం వలన మాత్రమే పుచ్చు పళు), చిగుళ్ళ సమస్యలు మొదలవుతాయి.

ప్రశ్న: నోటి ఆరోగ్యం పెంపొందించడం ఎలా లేదా నోటి ఆరోగ్యం సూత్రాలు.

డాక్టర్ : ప్రతి మనిషికి అత్యంత ప్రాముఖ్యమైనది. మౌత్ వాష్ చేయడం ప్రతిరోజు ఉదయం రాత్రి వేళల్లో రెండు నిమిషాల పాటు సరైన పద్ధతిలో తప్పక మౌత్ వాష్ చేయాలి. బ్రష్ చేసేటప్పుడు మన పళ్ళనే కాదు నాలుకను కూడా శుభ్రం చేసుకోవాలని తెలిపారు.

పళ్ళ మధ్యలో ఇరుక్కున్న ఆహారాన్ని ఎస్, ఇంటర్ డెంటల్ బ్రష్ లతో తొలగించాలి. పిన్నులు పుల్లలు టూత్ పిక్స్ లాంటివి వాడితే ప్రమాదమని తెలి పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆమె చెప్పారు.



హోమియోతో అలర్జీ దూరం

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



అలర్జీ సమస్యకు ఎన్ని రోజులు చికిత్సలు తీసుకున్నా ఎన్ని మందులు వాడినా తాత్కాలిక ఉప శమనమే మందులు ఆపేసిన మరుక్షణం అలర్జీ దాడి మరింత తీవ్ర మవుతుంది. అలర్జీ మూలంగా శారీరక, మానసిక సమస్యలు వస్తున్నాయి. అయితే హోమియో చికిత్స ద్వారా అలర్జీ మూల కారణాన్ని తొలగిం చడమే కాకుండా వ్యాధి నిరోధక వ్యవస్థను పెంపోందించి అలర్జీని సమూలంగా తొలగించవచ్చని అంటున్నారు. డాక్టర్ మధు వారణాశి.

అలర్జీ అంటే కొన్ని సాధారణ పరిస్థితులకు, వాతావరణ పరిస్థితులకు ఆహార పదార్థాలకు శరీరం అతిగా ప్రతిస్పందించడమే. శరీరంలోని వ్యాధి నిరోధక వ్యవస్థ మిత్రులను కూడా శత్రువులుగా భావించి తీవ్రంగా స్పందిస్తుంది. దీనివల్ల శరీరంలో అనేక మార్పులు జరుగుతాయి. శరీరంలోని వివిధ కణాలలో అలజడి రేగి వివిధ రకాల అలర్జీ లక్షణాలు బయటకు చూపిస్తుంది. అలర్జీ వలన శరీర వ్యవస్థలో ఎక్కడైనా మార్పులు రావచ్చు. ముఖ్యంగా శ్వాస కోశ వ్యవస్థ , చర్మం, జీర్ణ వ్యవస్థపై ప్రభావం అధికంగా ఉంటుంది. అలర్జీ వల్ల అర్టికేరియా, అలర్జిక్ రైనైటిస్, అలర్జిక్ అస్తమా, అలర్జిక్ సైన సైటిక్ వంటి సమస్యలు కనిపిస్తాయి.

కారణాలు..

అలర్జీ రావడానికి రెండు కారణాలు ప్రధానంగా ఉంటాయి. మొదటిది శరీరతత్వం, రెండోది బహిర్గత కారణాలు, శరీరతత్వంగా చూస్తే జన్యుపరంగా ,వంశపార పర్యంగా ఉంటుంది. ఇది తల్లిదండ్రుల నుంచి శరీరతత్వంగా వస్తుంది. బహిర్గత కారణాల విషయాన్ని కోస్తే దుమ్ము , ధూళి, పోగ, పరాగ రేణువులు, చేపలు, గుడ్లు, క్రీములు, కొన్ని రకాల నట్స్, వేరుశనగలు, సబ్బులు, మానసిక ఒత్తిడి వంటివి కారణాలుగా ఉంటాయి. మితిమీరిన అవేశాలు , ఉద్వేగాలు, మానసిక ఒత్తిడి , వ్యాధి నిరోధక వ్యవస్థపై ఎన్నో దుష్ఫలితాలను చూపిస్తాయి.

దద్దుర్లు, (అర్టికేరియా) : సర్వ సాధారణంగా చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు ఇది కనిపిస్తుంది. కొన్ని సార్లు ఇది ప్రాణాంతకంగా మారిన సందర్భాలు ఉంటాయి. చర్మం మీద ఉబ్బుగా ఉండి వివిధ పరిమాణాలలో దద్దుర్లు వస్తుంటాయి. ఆ భాగంలో చర్మం ఎర్రగా ఉండి దురదగా ఉంటుంది. శరీరంలో ఒక భాగానికి రావచ్చు. కండ్లు, పెదవులు, చేతులు, చర్మంపైన ఎర్రగా వచ్చి మంట, దురద, వాపును కలిగిస్తుంది. కొన్ని సార్లు చీము వస్తుంది. కడుపులో మలి పురుగులు ఉన్నప్పుడు కూడా ఈ సమస్య కనిపించే అవకాశం ఉంది.

ఎగ్జిమా : దీర్ఘకాలిక వ్యాధి ఇది. చిన్న చిన్న పొక్కులు మాదిరిగా వచ్చి దురద, మంటను కలుగ చేస్తుంది. బాగా గోకిన తరువాత కొన్ని సార్లు రక్తం నీరులాగా వస్తుంది. ఆ సమయంలో భరించలేని దురద, మంట ఉంటుంది. చర్మం గరుకుగా ఉంటుంది. పగిలే గుణం కలిగే ఉంటుంది. చర్మంలో మృదుత్వం లోపిస్తుంది. చర్మం సున్నితంగా ఉండి ముట్టుకుంటే నొప్పిగా ఉంటుంది.

అలర్జిక్ రైనైటిస్ : శరీరానికి సరిపడని పదార్థాలు ముక్కుకు తగిలి హిస్టామిన్ అనే పదార్థం విడుదలై ముక్కులోని పొరలు ఉబ్బిపోతాయి. దీని వల్ల తుమ్ములు, ముక్కు కారడం , కండ్ల దురద, చెవిలో దురద, ముక్కులు బిగుసుకు పొవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ముక్కులోని పొరలు వాచిన కొద్ది వాసన పీల్చే శక్తి తగ్గిపోతుంది.

అస్తమా : ముక్కులలో వచ్చే అలర్జీకి సరియైన చికిత్స తీసుకోకపోతే అది ఊపిరితిత్తులలోకి పాకి అస్తమా, బ్రాంకైటిస్‌కు దారి తీస్తుంది. శ్వాస కోశ మార్గం కుచించుకు పోవడం వల్ల తుమ్ములు, జలుబు, ముక్కు కారడం ,దగ్గు, అయాసం, పిల్లి కూతలు వంటివి కనిపిస్తాయి. అస్తమా తీవ్రమయితే శ్వాసలో ఇబ్బందిగా మారి పరిస్థితి ప్రాణాంతకంగా మారుతుంది.

సైన సైటిస్ : ముక్కుకు ఇరువైపులా నుదుటి పైన ఉన్న సైనస్ గదులలో చీము ఏర్పడుతుంది. అలర్జీ వల్ల ఈ సైనస్ గదులలో నొప్పి తీవ్రమయిన తల బరువు, ముక్కులు మూసుకుపోవడం, కండ్ల మధ్య , బుగ్గల పైన నొప్పి, తరచుగా జలుబు చేయడం గురక రావడం జరుగుతుంది. తరువాత ముక్కులో పాలిప్స్ లాగా వచ్చి శ్వాసకు ఇబ్బంది అవుతుంది. ముక్కు దూలం వంకరగా ఉండటం కూడా ఒక కారణమే.

హోమియో చికిత్స : అలర్జీ వ్యాధులకు నివారణ, చికిత్సా పద్ధతులను ప్రారంభించే మందు అలర్జీ రావడానికి గల కారణాలను పరిశీలించాలి. దీర్ఘకాలిక వ్యాధులు సమూలంగా తొలగిపోవాలంటే సమయం ఎక్కువ పడుతుంది. పూర్తి చికిత్స కాలం మందులు వాడితే అలర్జీ సమస్యను సులభంగా తగ్గించుకొవచ్చు. అలర్జీ సమస్యకు చాలా మంది హిస్టామైన్స్ , డికంజేస్టెంట్స్, స్టెరాయిడ్స్, ఇన్ హేలర్స్వాడుతారు. దీని వల్ల తాత్కాలిక ఉప శమనం లభించినా వ్యాధి పూర్తిగా తగ్గదు. హోమియో మందుల వల్ల రోగ నిరోధక వ్యవస్థ బలపడి వ్యాధి నిర్మూలన వేగంగా జరుగుతుంది. పైగా ఈ మందుల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. శస్త్ర చికిత్స తో కొంత వరకు ప్రయోజనం ఉన్నా మూల కారణాన్ని గుర్తించకపోతే అలర్జీ సమస్య జీవితాంతం వేదిస్తూనే ఉంటుంది. అలర్జీని సమూలంగా నిర్మూలించాలంటే అనుభవ జ్ఞులైన హోమియో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకోవాలి.

డాక్టర్ మధు వారణాశి, ఎండి.
ప్రముఖ హోమియో వైద్యులు
ప్లాట్ నంబర్ 188, వివేకానందనగర్ కాలనీ,
కూకట్ పల్లి, హైదరాబాద్
ఫోన్ నంబర్లు : 8897331110,
8886509509

ఓయూ చరిత్ర శాఖ హెడ్‌గా ప్రొ.బి.లావణ్య



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాలచరిత్ర శాఖ (హిస్టరీ), నూతన హెడ్‌గా ప్రొ.బి.లావణ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఓయూ వీసీ ప్రొ.రవీందర్ నుంచి నియామక పత్రాన్ని స్వీకరించారు. లావణ్య ప్రస్తుతానికి ఓయూ డీన్- సీడీసీ పని చేస్తున్నారు. గతంలో ఓయూ లేడీస్ హాస్టల్ డైరెక్టర్‌గా, లేడీస్ హాస్టల్ ఆడిషినల్ చీఫ్ వార్డెన్‌గా, మెస్ వార్డెన్‌గా, జనరల్ వార్డెన్‌గా, ఇలా లేడీస్ హాస్టల్ అభివృద్ధి లో విశేష సేవాలు అందజేశారు. విభాగం ఉన్నతికి,విద్యార్థుల ఉపాధికి కృషి చేస్తానని లావణ్య అన్నారు. ఆమెకు విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

బోనాల పండుగను ఘనంగా నిర్వహించాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

త్వరలో జరగనున్న ఆషాడ మాస బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే అధ్వర్యంలో, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన కార్పొ రేటర్లు, వివిధ శాఖల అధికారులతో అంబర్‌పేట మహంకాళీ అమ్మవారి ఆలయంలో బోనాల పండుగ నిర్వహణ, ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లా డుతూ, బోనాలు మన తెలంగాణ సాంప్రదా యానికి ప్రతీక అని, బోనాల పండుగను మరింత వైభవంగా జరిగేందుకు అండగా నిలిచారని చెప్పారు ఈ కార్యక్రమమలో కార్పొరేటర్లు ఇ. విజయ్ కుమార్ గౌడ్ పద్మావెంకట్ రెడ్డి , వివిధ శాఖల అధికారులు, అంబర్ పేట దేవస్థాన సమితి కార్యవర్గం, సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- ప్రజా సంఘాల పోరాట వేదిక కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా..



నవతెలంగాణ-ధూల్‌పేట్

అర్హులైన ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ సౌత్రజా సంఘాల పోరాట వేదిక కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఇండ్ల కోసం ఆర్డీవో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రజా సం ఘాల నాయకులు సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కమిటీ అధ్యక్షురాలు మీనా, ఐద్వా సౌత్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మమ్మ, శశికాల, డీవైఎఫ్ఐ కార్యదర్శి కృష్ణ, సీఐటీయు నాయకులు కిషన్, ఆవాజ్ హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి అబ్దుల్ సత్తార్‌లు మాట్లాడుతూ నగరంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని అనేక దఫాలుగా ప్రజలకు ఆశలు రేపుతో అధికారుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పుకుంటున్నారన్నారు. అయినా అధికారులు ప్రజలకు సరైన సమాచారం ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ కొల్లూరులో ఇల్లు ఓపెనింగ్ చేసి, ఇంతవరకు ఎవరి పేర్లు కూడా ప్రకటించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక బస్తీలలో ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలకు ఇవ్వాలని అధికారులు కోరారు. జీహెచఎంసీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ప్రజల్లో ఆశలు రేపి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరి స్తున్నారు. సర్వే నిర్వహించి ఏడాది గడచిన జీహెచ్ఎంసీ అధికారులు కూడా పేర్లు ప్రకటించలేదన్నా రు. సర్వేలతో కాలయాపనం చేస్తే సరికాదన్నారు. సర్వేలతో పాటు మళ్ళీ కొత్తగా లాటరీ ద్వారా డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తారని అధికారులు పేర్కొనడం దారుణమన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించక పోతే ప్రజలందరిని పెద్ద ఎత్తున కదిలించి ఇండ్లను ఆక్రమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయ కులు, ప్రజాసంఘాల నాయకులు రజియా, సువర్ణ, భూలక్ష్మి, భాగ్య, ఆది లక్ష్మి, చిన్నంజినమ్మ, యాదమ్మ, లక్ష్మి, రేణుక, పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్ హమాలీలకు కూలీ రేట్లు పెంచాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో మార్కెట్ కార్యాలయం ముందు నిరసన



నవతెలంగాణ-ధూల్‌పేట్

గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్లో హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి మీసాల శ్రావణ్ కుమార్, అధ్యక్షురాలు మీనా, గౌరవ అధ్యక్షులు జీ.విఠల్, హమాలి యూనియన్ నగర కార్యదర్శి బి రాములు లు డిమాండ్ చేశారు. సీఐటీయూ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మార్కెట్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ.. హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచి వాళ్లకు లైసెన్స్ ఇవ్వా లన్నారు. డ్రెస్సులు ఇవ్వాలని వారు అధికా రులను కోరా రు. మార్కెట్లో హమాలి కార్మికులకు, రైతులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలన్నారు. రానున్నది వర్షా కాలం నేపథ్యంలో కార్మికులు, రైతులు ఉండడానికి ఉండటానికి విశ్రాంతి గదులు లేక ఇబ్బందులు గురవుతారన్నారు. కార్మిక సంక్షేమం కోసం హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని వాళ్ళు ప్రభుత్వం డిమాండ్ చేశారు హమాలి కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, ఈ ఎస్ ఐ అమలు చేయాలన్నారు. తాగునీటి ట్యాంకర్ లను అరికట్టాలని, మార్కెట్లో నేటి ఉత్తు,, సమస్యలు పరిష్కారం చేయాలని అధికారుల్ని కోరారు ఈ కార్యక్రమంలో హమాలి నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల జేఏసీ డిమాండ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలోని మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు కావటం లేదని మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్రమంజిల్‌లోని ఇంజ నీరింగ్ ఇన్ చీఫ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యంలు మాట్లాడుతూ ఇంటింటికి మంచినీరు అందించే కార్యక్రమంలో భాగంగా కార్మికుల్ని పంప్ ఆపరేటర్లుగా లైన్మెన్లుగా విధులకు తీసుకున్నామని, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు అమలు చేయాలని, పీ ఎఫ్ ఈఎస్ఐ పండగ సెలవులు జాతీయ సెలవులు ఆర్జిత సెలవులు అమలు చేయాలన్నారు. అనంతరం ఈఎంసీ కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ పర్మనెంట్ చేయటం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నదని, తమ పరిధిలో ఉన్న కనీస వేతనాల జీవోలు పీఎఫ్ ఈఎస్ఐ అమలయ్యే విధంగా సంబంధిత కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వన్నట్లు వారు ప్రతినిధులకు వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య నాయకులు ఎం.రామ్మోహన్ ఐఎఫ్టీయు నాయకులు భుట్టో, ఏఐటీయూసీ నాయకులు రాము, మహేష్, కే వెంకటేష్, కే.శేఖర్, అశోక్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలోని మిషన్ భగీరథ పథకంలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల జేఏసీ డిమాండ్ చేసింది.ఈ మేరకు శుక్రవారం ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యంలతో జేఏసీ నాయకులు కలిసి ఎర్రమంజిల్ లోని ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు కావడం లేదన్నారు.ఇంటింటికి మంచి నీరు అందించే కార్యక్రమంలో భాగంగా కార్మికులను పంప్ ఆపరేటర్లుగా, లైన్ మెన్ లుగా విధులకు తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, నాయకులు ఎం.రామ్మోహన్, ఐఎఫ్ టియు నాయకులు భుట్టో, ఏఐటీయూసి నాయకులు రాము, మహేష్,

కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం

- గోషామహల్ డివిజన్ కార్పొరేటర్ లాల్‌సింగ్
- వైద్యులను అభినందించిన కార్పొరేటర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించిన వైద్యులను అభినందిస్తున్నట్లు గోషా మహల్ డివిజన్ కార్పొరేటర్ లాల్ సింగ్ అన్నారు. గోషామహల్ డివిజన్ లోని భరత్ కమ్యూనిటీ హాల్‌లో పానీపూర క్లస్టర్‌లోని మహారాజ్ గంజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్‌చందర్ ఆధ్వ ర్యంలో కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఎంతోమందికి కంటి పరీక్షలు నిర్వహిం చి అద్దాలను ఉచితంగా అందజేశారు. శుక్రవారం కంటి వెలుగు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా కార్పొరేటర్ లాల్‌సింగ్ పాల్గొన్నారు. ప్రజలకు, వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి మెరుగైన చూపు కోసం కంటి అద్దాలను పంపిణీ చేసిన వైద్యులను అభినందించారు. ఈ సందర్భంగా పానీపూర క్లస్టర్ ఎస్‌పీహెచ్ఓ డాక్టర్ మల్లీశ్వరి, మహారాజ్ గంజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ చందర్, సిబ్బందిని ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్‌కు ఓయూలో నివాళి



నవతెలంగాణ-ఓయూ

తనపాట-ఆట-మాటతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన కవి, గాయకుడు, రచయిత, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ వేదసాయి చం దుకు ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద యావత్తు విద్యార్థి లోకం కన్నీటి నివాళులర్పించింది. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవర ణలో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాల జేఏసీవర్కింగ్ చైర్మన్ డా.మంచాల లింగ స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్వీ పీడీఎస్‌యు, ఎన్ఎస్‌యుఐ, శ్రీరామగిరి అంబే ద్కర్ యువ జన సంఘం, ఏఐఎస్ఎఫ్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘాల నాయకులు సాయి చందు చిత్రపటానికి పూల మాలలు వేసి, కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు నివాళులర్పిం చారు. అనంతరం ఓయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.సౌడ సవీన్, టిఎస్‌జేఏసీ-ఓయూ జేఏసీ చైర్మన్ మాందాల భాస్కర్, అంసా రాష్ట్ర కో ఆర్డినేటర్ డా.గాజుల ప్రభాకర్, ఓయూ అధ్యక్షులు నామ సైదులు, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తెలం గాణ ఉద్యమ పాట లే కాకుండా, జానపద గేయాలు, విప్లవ సాహిత్యం, అంబే ద్కరిజం, బుద్ధిజం, మార్క్సిజంలపై అనేక పాటలు పాడి రాసిన సాయి చందు ఆకస్మిక మరణం యావత్తు తెలంగాణ సమాజానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోలెం అరుణ్, లోడే రాజు గౌడ్, మంచాల శంకర్, దుగ్గి సురేష్, పొనకంటి రవీందర్, పోతరాజు రవి, గోలి ప్రవీణ్, మధు బాబు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాతబస్తీ ఆలయాలలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ చారిత్రక హరి బౌలి అక్కన్న మాదన్న మహంకాళి ఆలయం 75వ బోనాల వజ్రోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆలయ కమిటీ అధ్వర్యంలో మిరాలంమండి శ్రీమహంకాళి దేవాలయంలో, అలిజాకోట్ల శ్రీకోటమైసమ్మ దేవాలయంలో అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేతన్ కుమార్ సూరి, దిక్షిక సూరి, ఎం.ముఖేష్ యాదవ్ కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు రాందేవ్ అగర్వాల్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాందేవ్ అగర్వాల్, సలహాదారులు జి.రాజారత్నం, ఆవుల భారత్ ప్రకాష్, కార్యదర్శి కె.దత్తాత్రేయ, ప్రతినిధులు ఎస్.పి.క్రాంతి కుమార్, జగ్మోహన్ కపూర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

పేదల తరపున పోరాటానికి దక్కిన ఫలితం

- హైకోర్టు అడ్వకేట్ షేక్ జిలాని..



నవతెలంగాణ-బంజారాహిల్స్

పేద ప్రజలకు చెందాల్సిన భూమి కోసం గత కొన్నేళ్లుగా తాను చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని హైకోర్టు అడ్వకేట్ షేక్ జిలానీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947లో హనీఫా బీకి రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండలం సర్వే నంబర్ 7 తో పాటు పలు సర్వే నంబర్లు దాదాపు 10 వేల ఎకరాల భూమి ఉండేదని, ఇది పూర్తిగా ప్రయివేట్ భూమని, హనిఫాబీ మరణించడంతో ఆమె వారసులకు ఈ స్థలం బాధ్యత మొత్తం అప్పగించబడిందన్నారు. అన్ని మతాల,వర్గాలకి చెందిన 50వేల మందికి 100 గజాల చొప్పున స్థలాన్ని అందించారని తెలిపారు. ఈ స్థలం విషయంలో ప్రభుత్వం తరపున హైకోర్టులో కేసు ఇన్నేండ్లుగా కొనసాగగా పేద ప్రజలు న్యాయం కోసం తమ తరపున పోరాడటానికి హైకోర్స్ అడ్వకేట్ షేక్ జిలానీని సంప్రదించగా ముందుకు వచ్చారు. చివరకు హైకోర్టు అన్ని విషయాలు పరిశీలించి, వాదనలు విన్న తరువాత ఈ భూములు ప్రైవేట్ భూములు కావడంతో ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ కు ఎటువంటి సంబంధం లేదని వీటి హక్కులన్నీ హనీఫాబీ కుటుంబ సభ్యులు కేటాయించిన పేదలకు చెందుతుందని తుది తీర్పును ప్రకటించింది. పేదలకు అనుకూలంగా తీర్పురావడంతో హైకోర్టు న్యాయవాది షేక్ జిలానీ కోర్టు ఇచ్చిన తీర్పు వివరాలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. పేద ప్రజల భూమిని వారి పేర్లపై రిజిస్ట్రేషన్ చేయాలని ముఖ్యమంత్రికి హైకోర్టు అడ్వకేట్ షేక్ జిలానీ విజ్ఞప్తి చేశారు.

పోస్టల్ కవర్, కార్డు ఆవిష్కరణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ ఏర్పడి 9ఏండ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేకమైన పోస్టల్ కవర్, కార్డును కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్‌జిల్లా ఖానాపూర్ ప్రాంతంలోని 'బావాపూర్ కుర్రు' గ్రామంలో తెలంగాణలో బౌద్ధ సంప్రదాయాన్ని గుర్తుచేసుకుంటూ..ఓ పోస్టు కార్డును ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం అబిడ్స్‌లోని డాక్ సదన్ చీఫ్ పోస్ట్ మాస్టర్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ పోస్టల్ కవర్, పోస్టు కార్డు ఆవిష్కరణ కార్యక్రమాలు తెలంగాణ చరిత్రను, సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయని, తెలంగాణలో బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబిం బించే 5వ శతాబ్దం నాటి ప్రాంతాలను గుర్తుచేసుకోవడం దీన్ని ఓ పోస్టు కార్డు ఆవిష్కరణ ద్వారా మరోసారి మన సమా జానికి గుర్తుచేసే ఈ ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. తెలంగాణ సర్కిల్ డిపిఎస్ దేవరాజ్. న్యూరో సర్జన్ డాక్టర్ డి రాజారెడ్డి. పీఎంజి పీఎం శ్రీలత. పి ఎం జి డాక్టర్ పి విద్యాసాగర్ రెడ్డి. గన్ ఫౌండ్రీ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్. జాంబగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్. బేగంబజార్ కార్పొరేటర్ శంకర్ యాదవ్. గోషామహల్ కార్పొరేటర్ లాల్ సింగ్. పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్ :

ఎలాంటి గ్యారెంటీ లేకుండా ముద్ర లోన్లు ఇప్పటివరకు 19లక్షల కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేశామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని బంజారా ఫంక్షన్ హాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలోని అన్ని రంగాల్లో అద్భుతమైన పురోగతిని సాధించిందని తెలిపారు. దేశ యువత కోసం అనేక రకాల సంక్షేమ పథకాల ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించారని చెప్పారు. అందులో భాగంగానే ముద్ర యోజన ద్వారా దేశ ఔత్సాహిక యువతను మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ బీజేపీ అధ్యక్షులు డాక్టర్.ఎస్.గౌతమ్‌రావు, బీ.శాంసుందర్ గౌడ్ పాల్గొన్నారు.

చట్టసభల్లో 75 శాతం రిజర్వేషన్ కల్పించాలి

బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



నవ తెలంగాణఅంబర్ పేట:

పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 75 శాతం రిజ ర్వేషన్ కల్పించాలని కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టా లని జులైలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టబోతున్నట్లు బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో కాచిగూడలో నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం కోర్ కమిటీ సమావేశంలో ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో బీసీలకు అడుగడుగున అన్యాయం చేస్తున్నారని, ఈ లో ఛఢిల్లీ ఆందోళన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌అమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాల బీసీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ- పార్లమెంట్ ఎన్నికలలో బీసిలకు అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం టికెట్లు కేటాయించాలని బీసీ లకు అన్యాయం చేసే పార్టీల భరతం పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నివాస్, నీలం వెంకటేష్, రాజేందర్, సురేష్, సతీష్, కృష్ణ, అనంతయ్య పాల్గొన్నారు.

అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి



- జులై 3న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా
- తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక

నవతెలంగాణ-ముషీరాబాద్

రాజకీయ ప్రమేయం లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని నిష్పక్షపాతంగా సర్వే జరిపించాలని తెలంగాణ ప్రజా పోరాటాల వేదిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం గోల్కొండ క్రాస్ రోడ్డులోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐటీయూ నగర అధ్యక్షులు జె కుమారస్వామి కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటికీ హామీ మిగిలిపోయిందన్నారు. ముఖ్యమంత్రి మాటలను నమ్మి నగరంలో పది లక్షల మంది ఇండ్లు లేని పేదలు ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని ఇప్పటివరకు ప్రభుత్వం మీ దరఖాస్తులను పరిశీలన చేకపోవడం బాధాకరమన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలన చేయా లని, లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం వద్ద జులై 3 న జరిగే మహాధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి కే నాగ లక్ష్మి , సీఐటీయూ నగర కోశాధికారి ఆర్ వాణి,కెవిపిఎస్ నగర అధ్యక్షులు సుబ్బారావు పాల్గొన్నారు.

మోడీ అండతో దేశాన్ని దోచుకుంటున్న ఆదానీ, అంబానీ'



- తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి సుధమళ్ళ వెంకటస్వామి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రధాని నరేంద్ర మోదీ అండదండలతో దేశాన్ని గుజరాత్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు ఆదానీ, అం బానీలు దోచుకుంటున్నారని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి సుధామళ్ళ వెంకటస్వామి ఆరోపించారు. శుక్రవారం నారాయణగూడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వెంకట స్వామి మాట్లాడుతూ..ఒకప్పుడు మన దేశాన్ని ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో ఎంత దోచుకు న్నారో..అంతకు రెట్టింపుగా వెస్ట్ ఇండియా కంపెనీ గుజరాత్‌కు చెందిన ప్రముఖ వ్యాపారులు ఆదానీ, అంబానీలు దేశంలోని గల్లి గల్లికి చొరబడి ప్రతి వ్యక్తి జేబు చిల్లి పెడుతున్నారని విమర్శించారు. ఇదంతా ఆర్గనైజ్డ్‌గా జరుగుతుందన్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం చిత్ర విచిత్రమైన పద్ధతులను అనుసరిస్తూ ప్రజలను దోచుకుం టున్నారని ఆరోపించారు.రాజకీయం, మతం, కార్పొరేట్ల పేరుతో ఆర్థికంగా, భౌతికంగా దేశ ప్రజలను దివాలా తీస్తున్నారని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా దేశ, రాష్ట్ర ప్రజలందరూ తెలివైన ఆలోచనతో సరైన పార్టీ, నాయకులనే ఎన్నుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పిట్టల మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొ.ఎ.రామకృష్ణ సేవాలు ఎనలేనివి

నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఎడ్యుకేషన్ కళశాల మాజీ ప్రిన్సిపాల్,హెడ్ సీనియ ర్ ప్రొ.ఎ.రామకృష్ణ పదవి విరమణ సభ శుక్రవారం ఓయూ బీఈడీ కళాశాల సెమినార్ హాల్లో అధ్యాపకులు, విద్యార్థుల ఆధ్వ ర్యంలోఘనంగా నిర్వహించా రు. రామకృష్ణ దాదాపు 33 సంవ త్సరాలు బాధ్యతలు నిర్వహి ంచినట్లు, విద్యావిభాగం బోర్డ్‌ఆఫ్‌స్టడీస్‌గా, శాఖధిప తిగా,విద్యా విభాగం డీన్‌గా బాధ్యతలు నిర్వహించారు. వీరు ఎడ్ సెట్ ఎడ్‌సెట్ కన్వీనర్ గా మూడుసార్లు బాధ్యతలు విజయవంతంగా నిర్వహించారు. ఆయన సేవలను ఉస్మానియా విశ్వ విద్యాలయం మరువలేదు అని హాజరైన పలురు వక్త లు ప్రశంసించారు. రాష్ట్ర ప్రైవేటు బిఎడ్ కళాశాల నుండి అధ్యాపకులు, ప్రిన్సి పాల్ యాజమాన్యాలు బీఈడ్ ఎమ్ఈడీ విద్యార్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయ నష్టపరిహారపు నిధులు రికవరీ

- దేవాదాయశాఖకు అందజేస్తాం : ఆర్డీవో



నవతెలంగాణ-ధూల్‌పేట్

సైదాబాద్ హనుమాన్ దేవాలయ స్థలం రోడ్డు విస్తరణలో పోవడంతో వచ్చిన రూ.71 లక్షల డబ్బులను కబ్జాదా రుల నుండి హైదరాబాద్ ఆర్డీవో వెంకటేశ్వర్లు రికవరీ చేశారు. ఆలయ స్థలం నాది అంటూ చేసి రోడ్డు విస్తరణలో స్థలం కొచ్చిన 71 లక్షల చెక్కును శుక్రవారం ఆర్డీవోకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. గత రెండు రోజు ల క్రితం సైదాబాద్ హనుమాన్ దేవాలయ సత్రాలనురోడ్డు విస్తరణలోభాగంగా 101 గజాల స్థలం కూల్చివేయడం జరిగిందన్నారు. ఈ దేవాలయం దేవాదాయశాఖ ఆధీనంలో ఉందన్నారు. కానీ దేవాలయ రోడ్డు విస్తరణ నష్ట పరిహారం నిధులు రఘునాథ్ మిశ్రా తనదే అంటూ 71 లక్షలు తీసుకోవడం జరిగిందన్నారు. దీంతో దేవాలయ కమిటీ సభ్యులు సైదాబాద్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ చేపట్టి విచారించగా ఆలయం స్థలంగా గుర్తిం చారన్నారు. వెంటనే ల్యాండ్ ఆక్యుపేషన్ రఘునాథ్ మిశ్రా నుంచి రూ. 71 లక్షల చెక్కును స్వాధీనం చేసుకున్నా మన్నారు. ఈ డబ్బులను దేవాదాయశాఖకు అందజేస్తామని తెలిపారు.

వైద్యులు మానవియకోణంలో చూడాలి

- డాక్టర్స్ డే జరుపుకోవడం సంతోషకరం
- ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ బి నాగేందర్



నవతెలంగాణ-ధూల్‌పేట్

వైద్యులు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వ్యాపా రంగా కాకుండా మానవియ కోణంలో చూడాలని ఉస్మాని యా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్ అన్నారు. డాక్టర్ డే సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాటాడుతూ.. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను గుర్తించి డాక్టర్స్ డే ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఏడాది వైద్యులు డాక్టర్స్ డే జరుపుకోవడంతో వారి వైద్య వృత్తిని పునరావృత్తం సేవలను జ్ఞాపకం చేసుకోవడం జరుగుతు ఒదన్నారు. దీంతో వైద్యులకు ఒక ప్రత్యేక గుర్తింపు ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. డాక్టర్లను వారి సేవలను ప్రజలు కూడా గుర్తించాలని ఈ సందర్భంగా కోరారు.

చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ ముషీరాబాద్

ప్రభుత్వం వైపు హరితహారం పేరుతో చెట్లు నాటుతూ పచ్చదనాన్ని పరిరక్షిస్తుంటే మరో వైపు వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ జీహెచ్ ఎంసీ,ఉద్యానవన శాఖ అనుమతులు లేకుండా బాగ్లింగంపల్లిలోని శతాబ్ది పార్కులో భారీ చెట్లను నరికి వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కల్లుగీతను ప్రమాదరహిత వృత్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యం : కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, ప్రమాద రహిత వృత్తిగా తీర్చిదిద్దే లక్ష్యంగా కార్యాచరణ చేస్తున్నామని రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, అనాజీపూర్ గ్రామానికి చెందిన కారింగు. సత్తయ్య గౌడ్ ఇటీవల తాటి చెట్టు మీద నుండి పడి మృతి చెందిన విషయం తెలిసి వారి ఇంటికి వెళ్లి నిరుపేద కుటుంబానికి చెందిన సత్తయ్యకు తక్షణ ఆర్థిక సహాయంగా తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ నుండి మంజూరైన రూ.25 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రవి కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత వృతిలో ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు సేఫ్టీ మోకులు గీత కార్మికులకు అందజేసే విధంగా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కులవృత్తులను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.గీతా కార్మికులను మరింత అభివృద్ధి పరిచేందుకు, ప్రమాదానికి గురై మృతి చెందిన గీత కార్మికులను ఆదుకునేందుకు గీతన్న బీమా ద్వారా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వడానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తున్నందని వివరించారు. గౌడులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నీరా పాలసీ ప్రవేశ పెట్టారని, అదేవిధంగా వైన్ షాపుల కేటాయింపుల్లో గౌడులకు 15 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో గౌడుల అభివృద్ధికి మరింతకృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్ గౌడ్, స్థానిక సర్పంచ్ కావలి రంగయ్య,లష్కర్ గూడ ఎంపీటీసీ సీక సాయి కుమార్ గౌడ్ , సంఘం సొసైటీ అధ్యక్షుడు వర్కాల బాల్ రాజు, గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వర్కాల ముత్యాలు గౌడ్, శ్రీశైలం గౌడ్, గుర్జిని వెంకటేష్ గౌడ్, సుఖేందర్, విశ్రాంత ప్రిన్సిపల్ కేశవ రావు , తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ సెట్ కళాశాల డీన్ ఫాతిమా మేరీకి వీడ్కోలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్ కళాశాలలో 15 ఏండ్లుగా విధులు నిర్వహించి, విశిష్ట సేవలందించిన కళాశాల డీన్ ఎఫ్ఎస్ఎ, డా బి. ఫాతిమా మేరీ పదవి విరమణ సందర్భంగా కళాశాల సీఈవో అభినేష్ రెడ్డి, కళాశాల అధ్యాపక బృందంతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 ఏండ్లుగా కళాశాల విద్యార్థులకు, కళాశాల అభ్యున్నతికి విశిష్ట సేవలు అందించిన మీ సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని కొనియాడారు. తమతో పాటు విధులు నిర్వహించిన హెచ్ఓడి, ప్రిన్సిపాల్, డీన్స్ స్టాఫ్ మెంబర్స్ పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

అంబేద్కర్ భవనానికి మంత్రి శంకుస్థాపన



నవతెలంగాణ-శామీర్‌పేట

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేద్కర్ భవనానికి శుక్రవారం కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ దర్గ దయాకర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లుబాయి బాబు, జెడ్పీటీసీ అనిత లాలయ్య, శామీర్ పేట్ మండల కో-ఆప్షన్ జహీర్, శామీర్‌పేట్ మండల రైతు బంధు అధ్యక్షులు కంతం కృష్ణారెడ్డి, శామీర్‌పేట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు విలసాగరం సుదర్శన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిన నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలకు వ్యతిరేకంగా కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్‌లో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు దుర్గారాణి, మేడ్చల్ జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి, టీపీసీసీ సెక్రెటరీ బండారి నవీన్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సామాన్యుడు కొనలేనంతగా కూరగాయల ధరలు పెరిగిపోయాయన్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతుంటే పెరిగిన కూరగాయల ధరలు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయన్నారు. నిరుపేద కుటుంబాలు మాత్రమే కాకుండా చిరుద్యోగులు ప్రైవేటు కొలువులు చేసే మధ్య తరగతి ప్రజలకు ధరలు భారంగా మారాయన్నారు. కిలో రూ.30 ఉన్న టమాట రూ.100 దాటిందనీ, పచ్చి మిర్చి కిలో రూ.40 ఉండగా.. ప్రస్తుతం రూ.150 అయ్యిందన్నారు. అల్లం రూ.300, వెల్లుల్లి రూ.200 ఉన్నాయని తెలిపారు. దీంతో ఏంకొనాలో, ఎంతినాలో తెలియని పరిస్థితుల్లో జనం ఉన్నారన్నారు. పెరిగిన కూరగాయల ధరలతో జనం బతుకులు అల్లకల్లోలమవుతుంటే ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి దేవి, బాలానగర్ డివిజన్ అధ్యక్షురాలు రేణుక, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షురాలు రజిత, మూసాపేట్ డివిజన్ అధ్యక్షురాలు జోజమ్మ, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షురాలు కృష్ణవేణి, వరలక్ష్మి, అచ్చమ్మ, ఫాతిమా, అమ్మాజీ, తార, కౌసల్య, సాయి భారతి, సీమలత, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్, మధు మోహన్, జావేద్ అలీశేఖర్ గజానంద్, హేమంత్, ప్రదీప్ సింగ్ సిద్దు, రుషియాదవ్, భరత్, వినోద్ పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో మన హాస్పిటల్





నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలోని మన హాస్పిటల్ సామాన్యులకు అందుబాటులో ఉండే రుసుంతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తూ 15 ఏండ్లుగా కూకట్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో అనారోగ్యానికి గురైన వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతుంది. డాక్టర్స్ డే పురస్కరించుకుని డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో డాక్టర్ శశికాంత్‌తో సుమన హాస్పిటల్ ద్వారా ప్రజలకు చికిత్స అందిస్తూ 2017లో మన హాస్పిటల్ ప్రారంభించి డాక్టర్ శశికాంత్, డయాబెటిక్, జనరల్ ఫిజిషియన్‌గా సేవలందిస్తున్నారనీ, అందులో వైరల్ ఫీవర్స్, డెంగ్యూ లాంటి వ్యాధులకు చికిత్స చేస్తుంటారనీ, తను ఊపిరితిత్తులు, ఆస్తమా, అలర్జీ, న్యుమోనియా వంటి వ్యాధులతో పాటు, కోవిడ్ సమయంలో కోవిడ్ పేషంట్లకు చికిత్స అందించారు. ఊపిరితిత్తుల శస్త్ర చికిత్సలు బ్రాంకో స్కోపి, తెర్మో స్కోపి తో పాటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో మాత్రమే చేసే ఈ బస్ వంటి శస్త్ర చికిత్సలు సైతం మన హాస్పిటల్‌లో నిర్వహిస్తున్నారు. అందరికీ అందుబాటులో ప్లాంటేషన్ శస్త్ర చికిత్స, ఆర్థోపెడిక్ డాక్టర్ స్వరూప్ చంద్ర, డాక్టర్ పవన్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ డాక్టర్‌లు అందుబాటులోఉంటారు. అపెండిక్స్, కిడ్నీ స్టోన్ వంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తూ సామాన్యులకు అందుబాటులో ఉండే వైద్య ఖర్చులతో వైద్య సేవలందిస్తున్నామని డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు.

చెట్లను నరికిన వారిపై కేసు నమోదు



- **రూ.20వేలు జరిమానా విధించిన అటవిశాఖ అధికారులు**

నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డు కేవి రెడ్డి నగర్ లో అనుమతులకు విరుద్ధంగా చెట్లను నరికి వేసిన వ్యక్తులపై పెట్ బషీరాబాద్ పోలీసులు వాల్టా చట్టం కింద కేసు నమోదు చేయగా అటవీ శాఖ అధికారులు జరిమానా విధించారు. మున్సిపల్ పరిధిలో చెట్లను నరికి వేసిన ఘటనను ట్విట్టర్ ద్వారా ఇటీవల పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌కు అంతెం విల్లాస్ సంక్షేమ సంఘం వారు ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందిచన మంత్రి వారి ఆదేశాల మేరకు అటవీశాఖ అధికారులు రూ.20వేలు జరిమానా విధించిగా పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. కె.వి రెడ్డి నగర్ లో నదీమ్ పాషా, అజయ్ దేవ్, బాలాజీ అనే వ్యక్తులు ఈనెల 21,24 తేదీల్లో 32 చెట్లను నరికివేశారు. ఈ విషయమై అక్కడ ఉన్న అంతెం సంక్షేమ సంఘం సభ్యులు వారిని ప్రశ్నించగా చెట్లను నరికివేసేందుకు అనుమతి ఉందని పత్రాలు చూపించారు. నదీమ్ ఐదు చెట్లు, అజయ్ దేవ్ నాలుగు చెట్లు నరికి వేసేందుకు రెసిడెన్షియల్ అడ్రస్‌తో అటవీ శాఖ నుంచి అనుమతులు పొందారు. అయితే మీరు అనుమతి తీసుకున్న 9 చెట్లకు అదనంగా మరో 21 చెట్లు మొత్తం 32 చెట్లను ఇష్టానుసారంగా నరికి వేశారు.ఈ ఘటన గురువారం సోషల్ మీడియాలో వార్తలు రావడంతో పూర్తి విషయం వెలుగులోకి వచ్చింది.

మెరిట్ లిస్ట్ ఆన్‌లైన్, ఎమ్మార్సీ కేంద్రాల్లో ప్రదర్శన

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలోని ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, సిస్టం అనలిస్టు, అసిస్టెంట్ ప్రోగామర్స్, ఐఈఆర్పీ ఖాళీల భర్తీ కోసం ప్రభుత్వం 2019 నోటిఫికేషన్ ఇచ్చి డిసెంబర్‌లో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఆన్‌లైన్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి అర్హత పొందిన అభ్యర్థులకు, ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాలో గల ఖాళీలకు రోస్టర్ కం మెరిట్ ఆధారంగా పూర్తి కాంట్రాక్టు పద్ధతిలో నియామకం జరపడానికి విద్యాశాఖ ఏర్పాట్లు చేసిందనీ, ఇందుకు మెరిట్ లిస్టు మండల రీసోర్స్ కేంద్రాలు, జిల్లా కార్యాలయంతో పాటు వెబ్‌సైట్‌లో ప్రదర్శించినట్టు హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం ఈనెల 3వ తేదీన అభ్యర్థుల ప్రొవిజన్ సీనియారిటీ లిస్టు జిల్లా కార్యాలయంతో పాటు ఎమ్మార్సీ సెంటర్లలో ప్రదర్శించనున్నట్టు ఆమె తెలిపారు.

ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లిలోని రాందేవ్ రావు హాస్పిటల్ వైద్యుడికి అపూర్వ గౌరవం దక్కింది. ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ (ఐఎస్‌సిసిఎం) నూతన అధ్యక్షుడిగా కూకట్‌పల్లిలోని రాందేవ్ రావ్ ఆస్పత్రిలో చీఫ్ ఇంటెన్సివ్ కేర్ స్పెషలిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ సామవేదం ఎన్నికయ్యారు. ముంబాయిలో ఉన్న ఐఎస్‌సిసిఎం ప్రధాన కార్యాలయంలో సుమారు 14వేల మంది డాక్టర్‌లు సభ్యులుగా ఉన్నారు. ఈ సోసైటీ ద్వారా వైద్యులు, నర్సులు, శాసకోశ నిపుణులకు క్రిటికల్ కేర్ విభాగంలో శిక్షణా తరగతులను ఇస్తారు ఈ సోసైటీకి అధ్యక్షుడిగా 20 ఏండ్ల తర్వాత దక్షిణ భారతదేశానికి చెందిన డాక్టర్ శ్రీనివాస్ సామవేదం ఎన్నికయ్యారు. ఈయన క్రిటికల్ కేర్ విభాగంలో 23 ఏండ్లకు పైబడి అనుభవం కలిగి ఉన్నారు. ఈయన తన వైద్య వృత్తిలో మన దేశంతో పాటు విదేశాల్లో అత్యుత్తమ కేంద్రాల్లో శిక్షణ పొందారు. నగరంలోని రాందేవ్ రావ్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ సామవేదం అత్యుత్తమ పదవి లభించడం పట్ల ఆస్పత్రి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

పార్టీ ఏ పదవి ఇచ్చినా ప్రజా సేవలో ముందుంటా



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలకు 35 ఏండ్ల నుంచి సుపరిచితులు సురభి రవీందర్‌రావు. విద్యా వేత్తగా, స్కూల్ కరస్పాండెంట్, లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాల్లో ముందుండి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. నేడు ఆయన జన్మదినం సందర్భంగా మాట్లాడారు. విద్యావేత్తగా ఎస్ఎస్‌డి గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్, లయన్స్ ఇంటర్ నేషనల్ సభ్యులుగా, సంఘ సేవకునిగా, సమాజానికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. 1981 నుంచి కార్మిక సంఘం అధ్యక్షులుగా ఉన్న టైగర్ ఆలె నరేంద్ర ఆధ్వర్యంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ స్థాయి నుంచి ఉపాధ్యక్షుడి స్థాయి వరకు పని చేసానని తెలిపారు. 1993లో ఆల్విన్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో పోటీచేసి కార్మికుల సహాయ సహకారాలతో అత్యధిక మెజార్టీతో గెలుపొందానని తెలిపారు. ఐదేండ్లు ఎలాంటి లాభాపేక్ష లేకుండా కార్మికులకు సేవలు అందిచానని తెలిపారు.1996 నుంచి హెచ్ఎంఎస్ నాయకులు నాయిని నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో పనిచేసి, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా తన పాత్ర పోషించానని పేర్కొన్నారు. 1988లో ఆల్విన్ కాలనీలో ప్రథమ బీజేపీ అధ్యక్షునిగా పనిచేసి అనేక మందికి రేషన్ కార్డు ఇప్పించినట్టు తెలిపారు. ఆల్విన్ కాలనీ ఫెస్ వన్ లో దీనదయాల్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించడానికి సొసైటీ రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలిపారు. బీఎంఎస్ యూనియన్లో ఉపాధ్యక్షులుగా ఉన్నట్టు తెలిపారు. వివేకానంద నగర్ కాలనీ నుంచి ఆల్విన్ కాలనికి మధ్యలో నీటి కాలువ ఉండటం వల్ల కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్న సమయంలో, బ్రిడ్జ్ నిర్మాణం కోసం అలె వరేంద్ర కార్మిక సంఘం అధ్యక్షులుగా ఉన్న సమయంలో, తాను ఉపాధ్యక్షుని హూదాలో ఉన్నందున నరేంద్ర సహకారంతో బ్రిడ్జి నిర్మాణానికి అయ్యే ఖర్చును కార్మికులతో చర్చించి మేనేజ్ మెంట్ ని ఒప్పించి కాలనీలో ఇండ్లున్న ఒక్కో కార్మికుల పీఎఫ్ నుంచి ఒక్కొక్కరి ద్వారా రూ.425 వెచ్చించి బ్రిడ్జ్ నిర్మాణం జరిపేందుకు కృషి చేసామని గుర్తు చేశారు. 2001 నుంచి 2017 వరకు పాయినగర్ ఆల్విన్ కాలనీ పరిధిలోని రాఘవేంద్ర నగర్ తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మ) లో ఉపాధ్యక్షునిగా ఆరేండ్లు పనిచేసి ప్రస్తుతం సలహాదారుగా సేవలందిస్తున్నానని తెలిపారు. మేడ్చల్ జిల్లా జిల్లాస్థాయి ప్రయివేట్ స్కూల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలపై 30వేల మంది టీచర్స్‌తో బహిరంగ సభ నిర్వహించామని తెలిపారు. సమాజంలో బీదవారికి సేవ చేయాలనే ఆలోచనతో 2007లో లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనలో మెంబర్‌గా చేరి క్లబ్ అధ్యక్షునిగా, జోన్ చైర్మన్‌గా, రీజియన్ చైర్మన్‌గా పని చేసినట్టు తెలిపారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి బీజేపీ గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆల్విన్ కాలనీ డివిజన్ నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా నిలబెట్టినట్టు తెలిపారు. తక్కువ ఓట్లతో ఓడిపోవడం, అయినప్పటికీ పార్టీ తనను గుర్తించి కార్యవర్గ సభ్యులుగా యమించడం సంతోషంగా ఉందన్నారు. బీజేపీ నియోజకవర్గ స్థాయిలో ఎలాంటి పదవి ఇచ్చి పని చేయమని చెప్పినా ప్రజా సేవ కోసం ఎప్పుడూ ముందుంటానని తెలిపారు.

నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం విద్యార్థుల ఆటపాటల కేరింతల మధ్య జూనియర్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మూడేండ్లుగా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరూ కలిసి ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సంతోషంతో వీడ్కోలు తెలిపారు. సీనియర్ విద్యార్థులు మాట్లాడుతూ తమ అనుభవాలను తెలుపుతూ ఒకరితో ఒకరు స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. తమ కళాశాల అనుభవాలను జూనియర్ విద్యార్థులతో పంచుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.లోకనాథం మాట్లాడుతూ జీవితంలో అత్యున్నత స్థితికి ఎదగాలంటే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్యసాధన దిశగా పట్టుదలతో సాధించాలన్నారు. ప్రతి ఒక్కరితో సమాజ హితంగా మెలగాలన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొ.టీ.ఎల్ రామదాసు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఇంజినీర్లుగా తయారు కావాలన్నారు. విద్యార్థులు వారి తల్లితండ్రులు పెట్టుకున్న లక్ష్య సాధనలో ఉన్నత స్థానం అధిరోహించాలనీ, అభివృద్ధి పథంలో నడవాలన్నారు. అనంతరం విద్యార్థులందరూ కలిసి తమ అనుభవాలను ఒకరికి ఒకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె.త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్, వివిధ విభాగాధిపతులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్‌లో డ్రయినేజీ కుంగిపోయిందని కాలనీవాసులు చెప్పడంతో ఘటనా స్థలానికి వెళ్లి స్థలాన్ని పరిశీలించి, వెంటనే చర్యలు తీసుకోవాలనీ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పని పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, బ్రిజేష్, రమేష్, సురేష్, వినయ్ కుమార్, తివారి, నవల్ కుమార్ తివారి, మధుసూదన్, సౌరభ్ చౌదరి, అనిల్ పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఓపెన్ జిమ్, పార్కు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు వినాయకనగర్ కాలనీలో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్‌తో కలిసి ఓపెన్ జిమ్, పార్కు ఏర్పాటుకు రూ.20లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఆహ్లాదకరకరమైన వాతావరణం, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. కౌన్సిలర్ బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి గెలిపించిన వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ చీర్ల రమేష్, మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహా రెడ్డి, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు బత్తుల మధుకర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, పురం ఆంజనేయులు, పాండు, ప్రభాకర్ రెడ్డి, నాగ భూషణం, పాష, తదితరులు పాల్గొన్నారు.



తొట్టెల, అంబారీ ఊరేగింపు ఏర్పాట్ల పర్యవేక్షణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ మహంకాళి ఆలయం నుంచి నటరాజ్ నగర్‌లోని నల్లపోచమ్మ ఆలయం వరకు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు తొట్టెల, అంబారీ ఊరేగింపు ఏర్పాట్ల గురించి పర్యవేక్షించారు. ఇందులో పోలీస్ డిపార్ట్ మెంట్, జీహెచ్ఎంసీకి చెందిన అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా వెస్ట్ సౌత్ జోన్ డీసీపీ కిరణ్ కర్రె ప్రభాకర్, గోషామహల్ కుల్సుంపుర ఏసీపీ సతీష్ కుమార్, కుల్సుంపుర సీఐ అశోక్ కుమార్, టప్పాచబుత్ర సీఐ శ్రీనివాస్ తో పాటు ఆలయ కమిటీ అధ్యక్షులు ప్యాటా నంద కిశోర్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేష్, సలహాదారులు బుర్రా వేణు కుమార్, కట్ట నర్సింగ్‌రావు, ఆవుశెట్టి శ్యాం సుందర్, గాండ్ల నిరంజన్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు దోర్నల శ్రీనివాస్, గుడుమని చంద్రకాంత్ పాల్గొన్నారు.



మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎంజేఎఫ్) మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షునిగా మేడ్చల్ మండల ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు బద్ద నవీన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్ శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకుడు రంజిత్ ముదిరాజ్, బీజేపీ మండల కార్యదర్శి కంచుగంట మహేష్, బీఆర్ఎస్ కొంతన్‌పల్లి ఎంపీటీసీ శ్రీనివాస్ పటేల్, సుధాకర్ గౌడ్, తుడుం రాజు, తుడుం సల్మాన్ రాజు పాల్గొన్నారు. నవతెలంగాణ-మేడ్చల్

పార్కును సుందరవనంగా తీర్చిదిద్దుతున్నాం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పార్కును అన్ని హంగులతో సకల సౌకర్యాలతో ఎక్కడా లేని విధంగా సుందర వనంగా తీర్చిదిద్దుతున్నామని కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు అన్నారు. డివిజన్ పరిధిలోని 9వ ఫేజ్‌లో గల రెండున్నర ఎకరాల పార్కు కంపౌండ్ వాల్ నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కేపీహెచ్‌బీ డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీతో తిరిగి మళ్ళీ ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళ దైవికం..

నవతెలంగాణ-సిటీబ్యూరో

చరిత్రపూర్వ యుగాల నుంచి ఆధునిక కాలం వరకు, వైద్యం చేసే కళను దైవికంగా పరిగణిస్తారు. దైవత్వం ప్రభతో కనిపించే వైద్యుడు. పురాతన షమన్ నుంచి ఆధునిక వైద్యుల వరకు, వారు దేవుళ్ల కంటే తక్కువ కాదు అని రీజినల్ మెడికల్ డైరెక్టర్, మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాల్టీ ఐ హాస్పిటల్ డాక్టర్ శిభు వర్కీ అన్నారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా కొన్ని విషయాలను పంచుకున్నారు. శతాబ్దాలుగా వైద్య అభ్యాసం మార్పుల సముద్రానికి గురైంది. మూఢ నమ్మకాలతో కప్పబడిన నకిలీ శాస్త్రం నుంచి నిరంతర అభ్యాసం, విచారణ, ఆవిష్కరణ స్ఫూర్తితో స్వచ్ఛమైన శాస్త్రంగా అభివృద్ధి చెందినట్టు తెలిపారు. వైద్యం చేసే కళ చాలా వరకు మిగిలిపోయిందని తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

S.O.P. 44/2022

Between:
Smt. Hina Nikhil Oza ... Petitioner
And:
1. Smt. Bhartiben Navnitrai Oza,
2. KFin Technologies Private Limited A unit of Reliance industries Ltd (MDAG) ... Respondents

To
2nd respondent:
KFin Technologies Private Limited, a Unit of Reliance industries Ltd, having its registered office at Selenium Tower B, Plot 31-32, Gachibowli, Financial District, Nanakramguda, Hyderabad - 500 032.

Whereas the above petitioner has filed the above Succession Original Petition against you and the Respondent No.1 for the reliefs mentioned therein. Whereas, it is found to the satisfaction of Honourable Court that you have been evading consistently the receipt of notices in the above proceedings. Hence, the Honourable Court was pleased to direct substitute service of notices to you by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you are hereby directed to appear before the **Honourable Court of The Principal Senior Civil Judge at Visakhapatnam on 28-07-2023 at 10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.

(By order of the Hon'ble Court)
K.A. Sreevidya
Advocate, Visakhapatnam

LOST DOCUMENT

The General Public hereby informed that my Client SMT.MUDIGONDA RENUKA W/o M NARSIMHA aged about 62 years, Occ: House wife, R/o H.No.8-43/38, Ayyappa Swamy Temple Road, East Balaji Hills colony, Boduppal Municipal Corporation, Medipally Mandal, Medchal Malakjgiri Dist-39. My client lost Original link Document Sale Deed No.7927/2000, dt.06.09.2000 at SRO Uppal. While she was shifting her residence recently (Ten days back) from rental house to above said premises. In spite of her best efforts she unable to trace the same. If anybody finds the document please handover the same to my client, pay rewards.

V. MALLESHAMU Advocate
TS. Enrol. No. 1000/2002.
Mobile: 8125137409, 7997622417

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: AT BHONGIR
0.S.N0.137 OF 2019

BETWEEN:
Karrolla Mallesh .. Plaintiff
AND
Muthyala Mahipal Reddy and others ....Defendants

NOTICE

To
3. Eedara Kotaiah, S/o. Gopaiah, Age 68 years, Occ: Business, R/o. H.No.8-69, Gouthami Nagar, Dilsukhnagar, Hyderabad.
7. Gudavarthi Seethamma, W/o. Sheshagiri Rao, Age 58 years, 0cc: House Wife, R/o. H.No.1-13, Jasthipally Village, Kamepally Mandal, Khammam District.

That the above case posted on 19 -07 -2023 for your appearance and in case, if you the above addressee herein fail to attend before the above said court in the above said case on 19-07 -2023 at 10.30AM, the matter will be decided exparte.

BY THE ORDER OF THE HON'BLE COURT
G. SREENIVAS REDDY
ADVOCATE
BHONGIR.

SUIT SUMMONS UNDER ORDER V RULE 10 IN THE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE AT - MIRYALAGUDA
0.S.No. 20 OF 2022

BETWEEN:
Ranga Kiran ... Petitioner/Plaintiff
And
Aechuri Ramulamma & (5) others ....Respondents/Defendants

To
5. Thakur Aarthi Singh W/o Dheeraj Aged: 40 years Occu: Home Maker R/o Plot No.90 Laxmiganapathi Constructions, Thattiannaram, Hayath Nagar, R.R. District
6. Lavudiya Hari S/o Lavudiya Devuji Aged 48 years, Occu: Business R/o 8-7-93/New/90, Hastinapuram Road No.7 LB.Nagar, R.R. District

Where as above named plaintiff instituted the suit for PARTITION and SEPERATE POSSESSION, and is posted for your appearance to 05th day of July, 2023 at 10:00 O'clock in the above court to answer the claim. Therefore take notice and appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the

Take notice that in default of your appearance and to file your written statement within 3o days the suit will be heard and determined in your absence.

//BY ORDER OF COURT//
G.RAMAKRISHNA REDDY & SRK PRABHAKAR,
B.Com, LLB
Advocates
MIRYALAGUDA .

Place: Miryalaguda.
Date: 12-06-2023

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని తన నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతిపత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని శుక్రవారం శంభీపూర్ కార్యాలయంలో నిజాంపేట్ రాజీవ్ గృహకల్పకు చెందిన అనివేణి రమేష్ నేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్



మేడ్చల్ పట్టణంలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్ పూర్వ విద్యార్థిని ప్రతిభ, 2020- 21 సంవత్సరంలో 10వ తరగతిలో 10/10 సాధించిన సాయికీర్తి అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ లోను తన ప్రతిభతో తెలంగాణలో 3వ ర్యాంకు సాధించింది. అలాగే 2023-24 సంవత్సరంకు గాను ఆల్ ఇండియా లెవెల్ లో జరిగిన నీట్ పరీక్షలో మంచి ర్యాంకును సాధించింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ లార్డు రత్నం, ఉపాధ్యాయులు సాయికీర్తిని సన్మానించారు. ఈ సందర్భంగా తన ప్రతిభతో ఉన్నత చదువులు చదివి మంచి డాక్టర్‌గా పేరు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు. నవతెలంగాణ-మేడ్చల్

స్కూల్ విందులో పాల్గొన్న బీఎల్ఆర్

నవతెలంగాణ-కాప్రా



కాప్రా నోబెల్ స్కూల్ చైర్మెన్ తజ్జుదిన్ ఆహ్వానం మేరకు ఆక్స్ఫర్డ్ స్కూల్ లో ఏర్పాటు చేసిన విందులో ముఖ్య అతిథిగా బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఎల్ఆర్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ నోబుల్ స్కూల్ విద్యార్థులు రిజల్ట్స్‌లో మంచి ఫలితాలు సాధించింది పాఠశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చేలా విద్యార్థులను ప్రోత్సహించాలని, పాఠశాలను సందర్శించడం సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు బద్రుద్దీన్, శ్రీకాంత్ గౌడ్ ,నరసింహారెడ్డి, చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, రహీం, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

నవతెలంగాణ-నేరేడ్ మెట్



మౌలిక సదుపాయాలు కల్పనకు తన వంతు కృషి చేస్తున్నానని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని ఓం సాయి నగర్ కాలనీ ఓల్డ్ ఆల్వాల్‌లో అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పురాతన కాలంలో వేసిన రోడ్లు గుంతల మయంగా మారినాయని, డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఈ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు, కార్పొరేటర్‌ను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముందుగా డ్రైనేజీ వ్యవస్థ బాగుపరిచి, అంతర్గత రోడ్లు వేయిస్తానని కాలనీ వాసులకు హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈ మహేష్, జలమండలి అధికారి రమేష్, కిషోర్, వర్క్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ ,కాలనీ ప్రెసిడెంట్ వాసు, కిషోర్ పాల్గొన్నారు

నేడు గ్రూప్-4 పరీక్ష

- గంట ముందుగానే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి
- హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలో 360 కేంద్రాలు
- హాజరుకానున్న 1,49,824 మంది అభ్యర్థులు
- జిల్లా కలెక్టర్లతో టీఎస్పీఎస్సీ చైర్మెన్ సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 పరీక్షకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పేపర్-2 పరీక్ష జరగనుంది. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి వ్యాప్తంగా 360 పరీక్షా కేంద్రాల్లో 1.49,824 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు. హైదరాబాద్‌లో 173 పరీక్షా కేంద్రాల్లో 59,604 మంది, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 187 పరీక్షా కేంద్రాల్లో 90,220 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు. అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డుతో పాటు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని, హాల్ టికెట్లో సూచించిన పరీక్షా కేంద్రాల్లో మాత్రమే పరీక్షకు హాజరు కావాలని సూచించారు. అలాగే పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే గేట్లు క్లోజ్ చేయనుండగా అభ్యర్థులు పరీక్ష సమయానికంటే గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సంబంధిత అధికారులు కోరుతున్నారు. సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, నిషేధిత, విలువైన వస్తువులు తీసుకురావద్దని అధికారులు ఇప్పటికే స్పష్టం చేశారు. గ్రూప్-4 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయగా.. ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్షలు సజావుగా సాగేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్ నెట్ సెంటర్లు అన్ని మూసి వేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో పైఅధికారులను సంప్రదించాలని సూచించారు.

మేడ్చల్ కలెక్టరేట్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, గ్రూప్ 4 పరీక్షల నిర్వహణ పై హైదరాబాదు నుండి టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, సభ్యులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ శుక్రవారం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ తో పాటు అదనపు కలెక్టర్ నర్సింహా రెడ్డి ,జిల్లా రెవెన్యూ అధికారి



లింగ్యానాయక్, పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా జులై 1వ తేదీన జరిగే గ్రూప్ 4 పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈ విషయంలో టీఎస్పీఎస్సీ సూచనల ప్రకారం అధికారులు ముందుస్తు కార్యాచరణతో అన్ని రకాల పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. పరీక్ష ఏర్పాట్లపై సమావేశాలు నిర్వహించి కార్యాచరణ రూపొందిం చడంతో పాటు జిల్లా స్థాయి అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు చేసినట్టు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలను టీఎస్పీ ఎస్సీ నియమ నిబంధనల ప్రకారం పరీక్షలు ప్రశాంతంగా నిర్వహి స్తామని టీఎస్పీఎస్సీ చైర్మెన్ జనార్దన్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు చేపట్టాలి



- మేడ్చల్ నియోజకవర్గంలో పనులు ఏమాత్రం పెండింగ్ ఉండకుండా చూడాలి
- మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్

ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందచేస్తున్నారని ఈ విషయంలో మేడ్చల్ నియోజకవర్గంలో పనులు ఏమాత్రం పెండింగ్ ఉండకుండా పూర్తి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం శామీర్‌పేట్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, కీసర ఆర్డీవో రవితో పాటు జిల్లా స్థాయి అధికారులతో నియోజకవర్గంలోని ఆయా అభివృద్ధి పనులు, పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ఘట్కేసర్‌లోని ఆర్వోబీని వెంటనే పూర్తి చేయాలని ఈ విషయంలో పనులను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అధికారులకు ఆదేశించారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో అర్హులైన లబ్దిదారులకు ఇళ్ళ స్థలాలను, డబుల్ బెడ్ రూమ్‌లను త్వరితగతిన అందించే విధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని వీలైనంత తొందరగా వారికి అందచేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రెండో విడత దళిత బంధుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తెలిపారు. మేడ్చల్ నియోజక వర్గ అభివృద్ధికి మరిన్ని నిధులను తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేసేలా తనవంతు కృషి చేస్తానని ఈ విషయంలో అధికారులు పనులు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజక వర్గ అభివృద్ధికి ప్రతినిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన వారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలకు సంబంధించి జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితాను తయారు చేశారని ఆ జాబితాను సైతం మంత్రికి అందచేస్తామని తెలిపారు. అలాగే ఘట్కేసర్ ఆర్వోబీ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, కీసర ఆర్డీవో రవి, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి



- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ సర్పరాస్ అహ్మద్ ఐఏఎస్

నవతెలంగాణ-నాచారం

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కమిషనర్ సర్పరాస్ అహ్మద్ ఐఏఎస్ అన్నారు. శుక్రవారం నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో స్వయం పాలన దినోత్సవం, ఇన్వెస్టిచర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండే నాయకత్వ లక్షణాలు, సామాజిక, సేవా కార్యక్రమాలలో ప్రతి పౌరుడు బాధ్యతగా గుర్తించినప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అవరోధిస్తారని అన్నారు. చదువు ఎంత ముఖ్యమో క్రమ శిక్షణ, సమాజం పట్ల అవగాహన కూడా అంతే ముఖ్యమని, ఉపాధ్యాయులు, విద్యార్థులకు తెలియ చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు నాయకత్వ లక్షణాలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా భావి భారత నిర్మాతలుగా ఎదుగు తారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్లాస్ లీడర్లను నియమించారు. అనంత రం తెలంగాణ రాష్ట్ర డబ్ల్యుఆర్ఈఐ సొసైటీ సెక్రటరీ రోనాల్డ్ రోజ్ ఐఏఎస్ చేతుల మీదుగా బ్యాడ్జులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ, కౌట్స్ అండ్ గైడ్స్ వందన సమర్పణ స్వీకరించి విద్యార్థినీ విద్యార్థులను అభిన ందించారు. కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్స్ చైర్మెన్ మల్కా కొమరయ్య, సీఓ. మల్కా యశస్వి, ప్రిన్సిపాల్ సునీతారావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్‌బీ కాలని పార్కు అభివృద్ధి

నవతెలంగాణ-కాప్రా



దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్‌బీ కాలని పార్కును కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని దాంట్లో భాగంగానే డివిజన్, అభివృద్ధిలో ముందుంటున్నారు. ఇకముందు కూడా డివిజన్‌లో ఇలాంటి కార్యక్రమాలు అభివృద్ధి పనులు చేసుకుంటూ సాయంకాలం ఆహ్లాదంగా వినోదం కోసం కుటుంబ సభ్యులందరూ కలిసి జీహెచ్ఎంసీ పార్కులో ఎక్కువగా సందర్శిసూ, ఉల్లాసాన్ని పొందుతున్నారు. ఈ యొక్క పార్కుల అభివృద్ధి డివిజన్ ప్రజలకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేకి రాష్ట్ర ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు సర్వోత్తమ రెడ్డి, బొడిగే అశోక్, స్థానిక నాయకులు శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : క్రిశాంక్

నవతెలంగాణ-కంటోన్మెంట్



యువత ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని తెలంగాణ ఖని జ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ అభివృద్ధి చైర్మెన్ మన్నే క్రిశాంక్ కోరారు. 7వ వార్డులోని సబా కేఫ్‌లో యువత కోసం కేఫ్ పాలిటిక్స్ 8వ వారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిశాంక్ మాట్లాడుతూ యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాజకీయంగా చైతన్యవంతం కావాలన్నారు. బహుళ జాతీయ కంపెనీలలో ఉద్యోగం ఏవిధంగా సంపాదించాలో ఇతర విషయాలను యువతకు సలహాలు సూచనలు ద్వారా చెప్పారు. ఈ కేఫ్ పాలిటిక్స్ కార్యక్రమం యువతలో మార్పు తెచ్చేందుకే తాను ప్రతి వారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత భారీ సంఖ్యలో పాల్గొని వారికున్నటువంటి ఉద్యోగ, విద్యతోపాటు పలు సమస్యలు క్రిశాంక్ దృష్టికి తీసుకొచ్చారు.

ప్రగతే దిశగా... అభివృద్ధే ఎజెండాగా ముందుకు

- రూ.14కోట్లతో నగరం రూపురేఖలు మారనున్నాయి
- జవహర్ నగర్ కార్పొరేషన్ మేయర్ కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రగతి పనులే దిశగా... అభివృద్ధి ఏజెండాగా ముందుకు సాగుతూ కార్పొరేషన్ అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని మేయర్ మేకల కావ్య అ న్నారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాయలంలో మేయర్ మేకల కావ్య అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అనంతరం జవహర్ నగర్ అభివృద్ధి కోసం నగరపాలక సం స్థ సాధారణ నిధులు రూ. 14కోట్లతో తీర్మాణం ప్రవేశపెట్ట గా కార్పొరేటర్లు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మే యర్ కావ్య మాట్లాడుతూ కార్పొరేషన్ లో ఇప్పటికే పలు అభివృద్ధి పనులతో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రతి డివిజన్‌కు 50లక్షలు కేటాయిస్తుండటంతో కనివిని ఎరగని రీతిలో జవహర్ నగర్ పూర్తిగా మారిపోతుందని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మేనేజర్ ప్రభాకర్ యాదవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఎలక్ట్రికల్, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

ఫీసర్స్ కాలనీలో బీఆర్ఎస్ నేత ఉపేందర్ రెడ్డి పర్యటన

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలు మేరకు శుక్రవారం బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి నేరేడ్‌మెట్ డివిజన్‌లోని ఆర్‌కేపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాలనీలో సీసీ రోడ్డు మంజూరైందని, శనివారం ఈ రోడ్డు పనులు ప్రారంభిస్తా మని చెప్పారు. కాలనీలో ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువ స్తే తప్పకుండ పరిష్కారం చేస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి, మహేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నాయక్, కాలనీ అధ్యక్షులు మూర్తి, కార్యదర్శి కృష్ణ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-నాచారం



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నాగలక్ష్మి నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా కాలనీలోనే అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రధాన రహదారులు బీటీ రోడ్లు నిర్మించి కాలనీలను సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు. ఇప్పటికే కాలనీలన్నీ పూర్తిగా రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలను కల్పించి మౌలిక వసతులను అందించడంలో గ్రేటర్‌లోనే మొదటి స్థానంలో మల్లాపూర్ నిలుస్తుందని అన్నారు. ప్రజలకు ఏ చిన్న సమస్య తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అన్ని రంగాలలో మల్లాపూర్‌ని అభివృద్ధి చేసి గ్రేటర్‌లోనే అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి, స్థానిక నాయకులు పైళ్ల ప్రవీణ్, పిజి సుదర్శన్, దయాకర్ రెడ్డి, రఘు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-కాప్రా



అమీర్‌పేట్ హెచ్‌డీ కాలనీ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బండారి సుజాత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన ఇన్సూరెన్స్ రెండు లక్షల చెక్కును బండారి సుజాత భర్త బండారి రాజేష్‌కి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా కార్పొరేటర్లు జేర్రిపోతుల ప్రభుదాస్, పన్నల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారం శ్రీనివాస్ రెడ్డి కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, రంగు ప్రసాద్ గౌడ్, ఆండాలు బీఆర్ఎస్ కార్యకర్తలు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.



మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో పోలీసు శాఖ ఎస్ఐ సెఫి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశములో డివిజన్ ప్రతినిధులు పాల్గొనారు. పోలీసు శాఖ వారికి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను చెప్పడం జరిగింది. వారు వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో అన్ని పండుగలు జరుపుకో వాలి అని ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా చూసుకోవాలి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి, హొటల్ యాదగిరి, నవీన్ గౌడ్, పూస రమేశ్, ఎల్లయ్య, బాల రాజు, జైపాల్, డీసీఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

మహంకాళి బోనాల జాతరకు మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ-బేగంపేట్

వచ్చే నెల 9 వ తేదీన సికింద్రాబాద్ మహంకాళి బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని, భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఈవో మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మహంకాళి ఆలయ పాలకమండలి సభ్యులు మంత్రి శ్రీనివాస్ యాదవ్ దంపతులకు వెస్ట్ మారేడ్‌పల్లిలోని వారి నివాసం బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ పండితులు, మంత్రి దంపతులను వేదమంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఈవో అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వచ్చే మహిళలు, లక్షలాదిగా వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆలయ పాలకమండలి సభ్యులు అధికారులతో సమన్వయం చేసుకొని ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, ఆలయ చైర్మెన్ రమేష్, సభ్యులు కిషోర్, జగదీష్ ప్రసాద్, రాజు,కేయం, కృష్ణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.





ఆషాఢ మాసం శుక్రవారం అన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానంలో శాఖంబరిని నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్, లలిత పారాయణం సభ్యులు అమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ-బేగంపేట్

నాగారం మున్సిపాల్టీ అభివృద్ధికి కృషి

- మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పాలక వర్గం నిరంతరం కృషి చేస్తుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో సాధారణ సమావేశం చైర్మన్ కౌకుట్ల చంద్రరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 20 వార్డులలో అభివృద్ధి పనులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సిమెంటు రోడ్లు వేయుటకు మొత్తం రూ 3 కోట్ల 50 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగ చైర్మన్ మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి రాజకీయ పార్టీలకతీతంగా అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎక్కడ కూడా రాజకీయ స్వార్థం లేకుండా అన్ని విధాలుగా విడతల వారీగా వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు ఇందుకు కౌన్సిలర్స్ అందరూ సహకరించాలన్నారు. నిధుల కేటాయింపులో ఎక్కడ కూడా వివక్ష లేకుండా అన్ని వార్డుల్లో కూడా ముందుగా ప్రాధాన్యత క్రమంలో ఉన్న పనులకు నిధులు కేటాయించటం జరిగిందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణి రెడ్డి , వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి రాష్ట్ర కార్యదర్శిగా రంగుల శంకర్ ఎన్నిక

నవతెలంగాణ-జవహర్ నగర్



తెలంగాణ ప్రాంత పద్మశాలి రాష్ట్ర కార్యదర్శిగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ చెందిన రంగుల శంకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నారాయణగూడ రాజ్ మొహల్లా పద్మశాలి భవన్‌లో తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. పద్మశాలి, నేతలు కుల బాంధవులు, రంగుల శంకర్‌ను పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రంగుల శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పద్మశాలిల అభివృద్ధి సంక్షేమం, ఐక్యత కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు పనికి తగ్గ వేతనం, ఉపాధి కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పద్మశాలీ కుల బంధువులందరూ పది రూపాయల సభ్యత్వం తీసుకొని ప్రభుత్వానికి మన సంఖ్యాబలం తెలపాలని పిలుపునిచ్చారు. చేనేతలకు వర్తించే ఐదు లక్షల బీమా పథకాన్ని అందరికీ వర్తించే విధంగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వనం విశ్వనాథ్ మహిళా అధ్యక్షురాలు వనం దుష్యంతుల, చేనేత విభాగం అధ్యక్షులు ఎర్రమాద వెంకన్న నేత, రాజకీయ విభాగం అధ్యక్షులు బోల్ల శివశంకర్, యువజన విభాగ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ఏబిపిఎస్ మీడియా ఇంచార్జ్ అవ్వారి భాస్కర్, రాష్ట్ర మీడియా అధ్యక్షులు బొమ్మ అమరేందర్, గ్రేటర్ యువజన అధ్యక్షులు శ్రావణ్ కుమార్, రాష్ట్ర నాయకులు జేల్లా నరేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం టీటీడీపీ ఇన్‌చార్జిగా వెంకటేష్



నవతెలంగాణ- ఘట్కేసర్

మేడ్చల్ నియోజకవర్గం టీటీడీపీ ఇంచార్జిగా సుంకరి వెంకటేష్ నియామకమయ్యారు. ఘట్కేసర్ మండలం మున్సిపాలిటీలో శుక్రవారం నాయకులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో తనకు ఈ పదవిని అప్పగించిన టీడీపీ నాయకులకు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ టీటీడీపీ మండలం అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్, ఉపాధ్యక్షులు సామల జగన్మోహనరెడ్డి, ఎండీ యాసిన్, టి.మహేష్, పాటిసరేందర్ రెడ్డి, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు కొండా జంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమాశంకర్, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎన్. కృష్ణారావు, జి. అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్య పరిష్కరించేందుకు కృషి : చైర్‌పర్సన్



నవతెలంగాణ - ఘట్కేసర్

మున్సిపల్‌లోని ప్రతి వార్డులో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లిపావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ 10వ వార్డు పటేల్ నగర్‌లో శుక్రవారం వార్డు కౌన్సిలర్ శశికళ దేవేందర్ ముదిరాజ్‌తో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ 10వ వార్డులో 10 లక్షల రూపాయలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించినట్లు తెలిపారు. అన్ని వార్డుల్లోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడబ్ల్యూఎస్ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు కేషపట్నం ఆంజనేయులు పంతులు, నాయకులు గోపాల్ గౌడ్ , కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, రాఘవ రెడ్డి, సురేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అందరు సమన్వయంతో పని చేయాలి



- మాజీ మేయర్ రామ్మోహన్

నవతెలంగాణ-ఉప్పల్

కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ముందుకెళ్లాలని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. రామంతాపూర్ డివిజన్ నెహ్రూనగర్ పూనమ్ భవన్‌లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. అనంతరం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హనుమంత్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, పాల్వాయి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ రావు, తుట్ నరసింహ, చంబు సాయి, ఆలే రమేష్, ప్రశాంత్, శ్రీకాంత్ గౌడ్, సమీర్, మధు ముత్యాల, జాన్, శివ, రాంచంద్ర చారి, వెంకటేష్ చారి, గోపి చారి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- మత సామరస్యానికి కాపాడడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ బోనాల పండుగ నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నేరెడ్‌మెట్‌లోని కమిషనరేట్‌లో పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో బోనాల పండుగ నిర్వహణతోపాటు క్రైం రివ్యూపై చర్చిం చారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. రాచకొండ పరిధిలో జరగనున్న బోనాల పండుగకు కట్టుదిట్టమైన భద్రతోపాటు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల సహకారంతో ముందుకెళ్లాలన్నారు. సున్నితమైన ప్రాంతాలలో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. బోనాల పండుగ నేపథ్యంలో భక్తులు పెద్దఎత్తున దేవాలయాలకు వచ్చే అవకాశముంటుందని చెప్పారు. క్యూలైన్‌లో వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు శాంతియుతంగా బోనాల పండుగ జరుపుకోవాలని, తమ చర్యల ద్వారా ఇతరులకు ఇబ్బందులు కల్గకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ఆయా ప్రాంతాల్లో సీసీటీవీల పనితీరును పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. మహిళల పట్ల ఎవరూ అసభ్యకరంగా ప్రవర్తించకుండా, వారు ఎటువంటి వేధింపులకు గురికాకుండా షీ టీమ్స్ బందాలు ఎల్లవేళలా విధుల్లో ఉండాలని ఆదేశించారు. అనంతరం నిర్వహించిన క్రైం రివ్యూ సమావేశంలో అన్ని జోన్లలో నేరాల శాతం తగ్గించే విధంగా పనిచేయాలని ఆదేశించారు. పాత నేరస్తుల కదలికలపై ఆరా తీయాలని, వారు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా వాహనాల నెంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రాచకొండ జాయింట్ సీపీ సత్యనారాయణ, డీసీపీలు అభిషేక్ మహంతి, జానకి, రాజేష్ చంద్ర, గిరిధర్, అనురాధ, బాలస్వామి, సాయి శ్రీ, శ్రీ బాల, శ్రీనివాస్, మురళీధర్, అడ్మిన్ ఇందిర, అడ్మిన్ నర్మద, అదనపు డీసీపీలు షమీర్, శ్రీనివాస్, లక్ష్మి, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లతోపాటు ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని సీఎస్ రెడ్డి కాలనీలో కాల్వ యాదయ్య ముదిరాజ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బడంగ్ పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగిరింత నర్సింహా రెడ్డి ఘటనాస్థలానికి చేరుకొని అతని పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదయ్య కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా..



- దమ్ముంటే ప్రజా సేవలో పోటీ పడాలి
- కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజలకు సేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని పీర్జాదిగూడ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంత మంది అవగాహన లేని వ్యక్తులు తనను రాజకీయంగా ఎదుర్కోవడం చేత కాక..తనపై అభాండాలు వేసి దుష్ప్రచారం చేయాలని చూస్తున్నారని అన్నారు. ప్రజాక్షేత్రంలో ఓటమి పాలైన వారు తన డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎదో కుంటి సాకులు వెతికి, పన్నులు అంశం తెరమీదకు తీసుకువచ్చి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని చెప్పారు. తాను న్యాయబద్ధంగా తనకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి ఇచ్చిన పన్నులను చెల్లించానని భువన్ సర్వే అనంతరం వచ్చే ట్యాక్సీ చెల్లించడానికైనాతాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. దమ్ముంటే ప్రజా సేవలో పోటీ పడాలని హెచ్చరించారు. ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే ప్రజలు ఇంకా అసహ్యించుకుంటారని అన్నారు.

మున్సిపల్ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి



- సీఐటీయూ మండల కార్యదర్శి సబిత

నవతెలంగాణ-ఘట్కేసర్

పోచారం పురపాలక సంఘం పరిధిలోని అన్నోజిగూడలో ఉంటూ మున్సిపల్ వర్కర్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన బి .స్వామి చారి కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్ సబిత రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మృతదేహం పైన సీఐటీయూ జెండాను కప్పి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కరోనా సమ యంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనిచేశారని గుర్తుచేశారు. స్వామి చారి కుటుంబానికి పది లక్షల రూపా యల ఎక్స్ గ్రేషియోను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబంలో ఒకరికి మున్సిపాలిటీలో ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచారం పురపాలక చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, ఇంజనీర్ నర్సింగరావు, గాంధారి అశోక్, ఎన్ దాసు, జగదీష్, నరసింహ, శాంతమ్మ, రాములమ్మ, భవిత, కిరణ్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి హామీని నెరవేరుస్తాం

- కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ- ఉప్పల్

కార్పొరేటర్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. డివిజన్‌లో పోచమ్మ టెంపుల్ నుండి కుమ్మరి కుంటలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను కార్పొరేటర్ బన్నాల గీతా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్ తో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి రాజీ లేకుండా నిధులు సమకూర్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పొద్దున ఒక పార్టీ, సాయంత్రం ఒక పార్టీ.. ర్యాలీలతో వచ్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. అబద్ధపు వాగ్దానాలు చేసి అరచేతిలో స్వర్గం చూపించే ప్రయత్నం చేస్తున్నారని, 50 ఏండ్లు వారికి అవకాశం కల్పించినా ఏమీ చేయక, ఇప్పుడు మళ్లీ అవకాశం ఇయ్యమని అడుగుతావుంటే చాలా విడ్డూరంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, బాణాల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, మహేందర్, యాదగిరి పోచయ్య, షఫీ, సదానంద్ చారి, గౌస్, జిల్లాల ప్రవీణ్, శ్యామ్, బాలు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులను
రాబందుల్లా పీక్కు తింటున్న ప్రయివేటు సంస్థలు



ఎల్బీనగర్ బీఎస్పీ ఇన్‌చార్జి జక్క యాదగిరి

నవతెలంగాణ-హయత్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల తల్లీదండ్రులను ప్రయివేటు సంస్థలు రాబందుల్లా పీక్కు తింటున్నాయని ఎల్బీనగర్ బీఎస్పీ ఇంచార్జి జక్క యాదగిరి మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఎల్బీనగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రయివేటు విద్యాసంస్థలకు ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఆచరణలో పెట్టడం లేదని అన్నారు. ప్రయివేటు విద్యా సంస్థల ఫీజుల గురించి అడిగే నాథుడు లేకపోవడంతో ప్రతీ విద్యా సంవత్సరానికి తమకు ఇష్టం వచ్చినట్లు ఫీజులు పెంచుతూ పోతున్నారని తెలిపారు. ప్రతి ఏటా పది శాతం నుండి 30% వరకు ఫీజులు పెంచుతున్నారని, దీంతో పేద, మధ్యతరగతి కుటుంబీకులు ఫీజులు కట్టలేక.. ప్రభుత్వ పాఠశాలలకు పంపించలేక, తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆఖరికి సీఎం వాళ్ల పిల్లలైన ప్రభుత్వ పాఠశాలలోనే చదివేటట్లు చట్టం తీసుకొస్తే కానీ ఈ ప్రయివేటు విద్యాసంస్థల ఆగడాలు ఆగవని అన్నారు. ఇప్పటికైన ఫీజుల నియంత్రణ కోసమైన చర్యలు తీసుకోవాలని లేదా.. అందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివేలా చట్టమైన తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి కట్ల కుమార్, రఘుపతి, కె.అనిల్ యాదవ్, ఏ.స్వామి, మహేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు. మేడ్చల్ జిల్లా పరిధిలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైనా శ్రీలతా బద్రు నాయక్, మాధవిరాజులను శుక్రవారం సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాడం ఖాయం అని జోస్యం చెప్పారు. ఇప్పటికే పలు సర్వే సంస్థలు తెలిపాయన్నారు. సర్వే సంస్థల అంచనాలను మించి సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మేడ్చల్ నియోజకవర్గంలో భారీ విజయం చేకూరేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మేడ్చల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్రి మహేష్, పోచారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు, భద్రు నాయక్ పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే పోడు భూములకు హక్కు పత్రాలు జారీ



నవతెలంగాణ- సంతోష్ నగర్

పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని సుదీర్ఘకాలం గిరిజనులు, గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు చేసిన పోరాటాల ఫలితంగానే నేడు ప్రభుత్వం 4 లక్షల ఎకరాలకు పైగా హక్కు పత్రాలను జారీ చేసిందని తెలంగాణ గిరిజన సంఘం హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.రామ్ కుమార్, యం.బాలు నాయక్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు మాట్లాడుతూ పోడు పోరాటంలో గిరిజనులు, గిరిజన సంఘాల నాయకులపై పెట్టిన కేసులన్నింటినీ ఎత్తివేయాలని ఆసిఫాబాద్ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ చీఫ్ సెక్రటరీని ఆదేశించడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గిరిజనులు, ఇతర పేదలు 13 లక్షల ఎకరాల్లో పోడు భూములను సాగు చేస్తున్నారన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం వారందరికీ హక్కులు కల్పించాలని 9 ఏండ్లుగా గిరిజనులు, గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు విరోచితంగా పోరాటాలు నిర్వహించాయని గుర్తుచేశారు. తెలంగాణ గిరిజన సంఘం ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తూ స్వతంత్రంగా రాజీలేని పోరాటాలు చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగించి వేలాది మందిపై అక్రమ కేసులు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు వందలాదిమంది జైళ్లకు కూడా వెళ్లారన్నారు. ఇప్పటికీ అనేకమంది కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. విరోచిత పోరాటాల ఫలి తమే సీఎం కేసీఆర్ గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 11:50 లక్షల ఎకరాలపై హక్కులు కల్పిస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. కానీ నేడు కేవలం 4 లక్షల ఎకరాలపై, 1 లక్ష 51 వేల మంది గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వడం అన్యాయం అన్నారు. మరో 7.50 లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వకుండా నిరాకరించడం వలన శాశ్వత పరిష్కారం ఎలా అవుతుందో ప్రభుత్వం చెప్పాలని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా పంపిణీ చేస్తున్న పోడు హక్కు పత్రాలు అన్ని జిల్లాల్లో సమాంతరంగా పంపిణీ చేయకపోవడం వలన లబ్దిదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. ఒకవైపు సీఎం, మంత్రులు పోడు భూముల పంపిణీకి జిల్లాలకు వెళ్లిన సందర్భంగా అనేక మంది గిరిజన సంఘం, గిరిజన సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధం చేయడాన్నితీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గిరిజనులు, పేదల దరఖాస్తులను తిరస్కరించిన వాటన్నింటినీ తిరిగి పునర్ పరిశీలించి హక్కులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

బస్సు ఢీ కొని ఇద్దరు విద్యార్థులు మృతి





నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ జాహ్నవి డిగ్రీ కాలేజీకి చెందిన ఇద్దరు విద్యార్థులు బస్సు ఢీకొని మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ జాహ్నవి డిగ్రీ కాలేజీకి చెందిన విద్యార్థులు భూమ సాయికుమార్ (22), అనిత(20)లు మిత్రులతో కలిసి సంఘిటెంపుల్‌కు వెళ్లారు. తిరిగి బోడుప్పల్‌కు బైక్ పై వస్తున్న సమయంలో ప్రతాపసింగారం పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్ర మా దా ని కి కారణమైన బస్సును, విద్యార్థులు ప్రయాణిస్తున్న బైక్ ను స్వాధీనం చేసుకుని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం




నవ తెలంగాణ సంతోష్ నగర్

గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన మలక్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. నియోజకవర్గ పరిధిలోని ముస రాంబాగ్ మూసినదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించిందని స్థానికులు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు అక్కడికి చేరు కుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మా నియా మార్చురీకి తరలించారు. మృతుడు మెరున్ కలర్ హాండ్స్ షర్ట్, ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతుడి వివరాలు తెలిసిన వ్యక్తులు, అతని కుటుంబ సభ్యులు మలక్ పేట్ పోలీస్ స్టేషన్ లో లేదా 8712660570 నెంబర్ ను సంప్రదించాల ని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


సబితా ఇంద్రారెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- అర్కల కామేష్ రెడ్డి



నవతెలంగాణ - మీర్ పేట్

విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై వ్యక్తిగత అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి హెచ్చరించారు. కొత్త మనోహర్ రెడ్డి మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై వ్యక్తిగతంగా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం జిల్లెలగూడలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరుతూ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై ఉద్యమకారుల పేరుతో వ్యక్తిగతంగా అనుచిత వాక్యాలు చేయడం సరైనది కాదని హెచ్చరించారు. మనోహర్ రెడ్డి ఏనాడూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం పనిచేయలేదని అన్నారు. కేవలం తన స్వలాభం కోసం ఇతరులను బ్లాక్ మెయిల్ చేస్తూ భూకబ్జాలకు పాల్పడుతూ పార్టీ పేరుతో పబ్బం గడుపుతున్న వ్యక్తి మనోహర్ రెడ్డి అని ఆరోపించారు. దమ్ము, ధైర్యం ఉంటే మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించడానికి మీరు సిద్ధంగా ఉన్నారని ప్రశ్నించారు. ఒక మహిళా మంత్రిపై నిరాధారంగా అవినీతి ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. దాదాపు ఆరు ఏండ్లుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి అనుభవించి.. నేడు మంత్రి అయిన ఆమెపై ఆరోపణలు చేయడం పాండురంగారెడ్డికి తగదన్నారు. ఇప్పటికైనా మంత్రిపై అనుచిత వాక్యాలు చేసినందుకు మంత్రికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప, కార్పొరేటర్లు గజ్జల రాంచందర్, బొక్క రాజేందర్ రెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్, జిల్లెల అరుణ, నాయకులు దీప్ లాల్ చౌహన్, యాదగిరి, విజయ్, ఓం ప్రకాష్, జోజి, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



చైతన్యపురి :

మహేశ్వరం నియోజకవర్గంలో వార్డు మెంబర్‌గా గెలవలేని వ్యక్తి..విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల శేఖర్ అన్నారు. ఆర్కేపురంలోని పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఖిల్లా మైసమ్మ దేవాలయ చైర్మన్ గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కంచర్ల శేఖర్‌లు మాట్లాడారు. కొత్త మనోహర్ రెడ్డి, కప్పటి పాండురంగారెడ్డిలు పార్టీ మారాలనుకుంటే మారవచ్చుని, ఎవరికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. పార్టీలో పదవులు అనుభవించి..పార్టీ మారాలనుకునేవారు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు. మంత్రి భూ కబ్జాలు చేస్తుందని కొత్త మనోహర్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నాడని..వాటిని రుజువు చేయకుంటే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. 2014లో సీఎం కేసీఆర్ మహేశ్వరం టికెట్ ఇచ్చినా గెలవలేక పోయాడని ఎద్దేవా చేశారు. స్థాయిని మరిచి మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. కొత్త మనోహర్ రెడ్డి నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, రామాచారి, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, సాజిద్, కొండ శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, ముచ్చింతల జగన్, శ్రీమన్నారాయణ, శ్రీరాములు, పబ్బు శ్రీనివాస్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్ మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ :

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని విమర్శించే స్థాయి కొత్త మనోహర్ రెడ్డికి లేదని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెద్దబావి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త మనోహర్ రెడ్డి..సొంత గ్రామంలో కనీసం ఒక వార్డ్ మెంబర్, సర్పంచ్ గా గెలిచే సత్త లేని వ్యక్తి అని విమర్శించారు. మంత్రి ఇంద్రారెడ్డి కుటుంబం రాజకీయ రాజకీయ కుటుంబం అని..42 ఏండ్లుగా ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించేవారని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో హోం మంత్రిగా పనిచేసిన విషయాన్ని మర్చిపోయారా అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్,పెద్ద బావి ఆనంద్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, బీమిడి జంగా రెడ్డి, ముత్యాల కృష్ణ, లిక్కి కృష్ణ రెడ్డి, గుర్రం వెంకట్ రెడ్డి, పుట్టగళ్ళ సంతోష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



'సంవృధి ఎక్స్పోస్ ప్రాపర్టీ షో ఎంతో ఉపయోగకరం'



నవతెలంగాణ -ఘట్కేసర్

ఈస్ట్ హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా సంవృధి ఎక్స్పోస్ ప్రాపర్టీ షో ఎంతో ఉపయోగకరమని పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకటరెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డిలు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని ఓ హోటల్‌లో శుక్రవారం సంవృధి ఈవెంట్లు, ఎక్స్పోస్ ఆధ్వర్యంలో ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ సహకారంతో జులై 8,9 తేదీల్లో పీర్జాదీగూడలోని శ్రీ పలని కన్వెన్షన్ హాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు జరుగు ఈస్ట్ హైదరాబాద్ ప్రాపర్టీ షో బ్రోచర్‌ను నిర్వాహకులు కొంతం ఓంకర్ రెడ్డి, రఘునాథ్, కృపాకర్ రెడ్డి, ఉప్పల్ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈస్ట్ హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా ఎన్నో ప్రాజెక్ట్స్ వస్తున్నాయని, ప్రాపర్టీ షో ద్వారా పెట్టుబడిదారులకు అనుకూలమైన ప్రాంతాలు, అనుకూలమైన బడ్జెట్, తదితర అంశాలపై అవగాహనతో పెట్టుబడులు పెట్టడానికి మంచి అవకాశమని, బిల్డర్లకు సహితం ఈ షో ద్వారా ఎన్నో ఉపయోగాలు కలుగనున్నాయని వివరించారు. నగర పరిసర ప్రాంతంలో సంవృధి ఈవెంట్స్, ఎక్స్పోస్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ షోలో పలు కంపనీలు ఇస్తున్న ఆఫర్లను అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డర్లు, నాయకులు కొంతం అంజిరెడ్డి, కొంతం నర్సింహారెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ప్రజాధనంతో నిర్మించిన పార్కును వెంటనే ప్రారంభించాలి



- కాప్రా సర్కిల్ డెవలప్‌మెంట్ ఫోరం

నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్లోని చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ లో రూ. 1.37 కోట్ల మున్సిపల్ నిధులతో నిర్మించిన పార్కుని వెంటనే ప్రారంభించాలని కాప్రా సర్కిల్ డెవలప్‌మెంట్ ఫోరం డిమాండ్ చేసింది. శుక్రవారం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కలిసి పార్క్‌ను వెంటనే ప్రారంభించి, ప్రజలకు అందుబాటులో తేవాలని కాప్రా సర్కిల్ డెవలప్‌మెంట్ తరపున వినతిపత్రం సమర్పించారు. ఈసీ నగర్‌లో జెన్ గార్డెన్ మున్సిపల్ పార్క్ నిర్మాణం పూర్తయి చాలా కాలం అయిన దాని ప్రారంభించడానికి మాత్రం అధికారులు ప్రజాప్రతినిధులు ముందుకు రావడం లేదు. ప్రజా ధనంతో నిర్మించిన పార్కుని ప్రజలకు అందుబాటులో తీసుకురావాల్సిన అధికారులు పార్కును ప్రారంభించడానికి ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఇంజనీరింగ్ అధికారులని అడగ్గా నిర్మాణం పూర్తి చేయటం వరకే మాపని దానిని ప్రారంభించే పని మాది కాదు అని సమాధానం చెప్పారు. అందువలన కాప్రా సర్కిల్ డీసీని కలిసి ఈసీనగర్ సొసైటీ కార్యాలయం పక్కనే దాదాపు ఎకరం స్థలంలో రూ.1 కోటి 37 లక్షల ప్రజాధనంతో నిర్మించిన పార్కుని వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాప్రా సర్కిల్ డెవలప్‌మెంట్ ఫోరం కోరుతున్నది. ఈ సందర్భంగా ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ ఈసీ నగర్ కాలనీ మధ్యలో ప్రజలందరికీ అందుబాటులో ఉన్నటువంటి పార్కులో వ్యాయామాలకు సంబంధించిన పరికరాలను, పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు కూడా ఏర్పాటు చేయాలని, ఈ పార్కులోనే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు. పార్కు మధ్యలో ఉన్నటువంటి చిన్న చెరువును పూడ్చ లేదు. ఆ చెరువు చుట్టూ ఇనుప రైలింగ్ వేసారే తప్ప కనీసం చెరువుని సుందరీకరణ చేయలేదు. కావున ఆ చెరువును కూడా వెంటనే పూడ్చాలని లేదా సుంద్రీకరణ చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి ప్రసాద్, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్‌లో పనులను నిలుపుదల చేయాలి

- నాగారం మున్సిపల్ కౌన్సిలర్ పంబల్ల సరితా

నవతెలంగాణ-మేడ్చల్



రాంపల్లిలోని అక్రమ వెంచర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల కోసం మున్సిపల్ నుండి నిధుల కేటాయింపును నిలుపుదల చేయాలని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ పంబల్ల సరితా అన్నారు. ఈ మేరకు శుక్రవారం నాగారం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో ఆమె మాట్లాడుతూ కీసర మండలంలోని గోధుమకుంట, నాగారం మున్సిపాలిటీ రాంపల్లి సరిహద్దులో దాదాపు 80ఎకరాల్లో కొందరు రియల్టర్లు ఎలిఫెంట్ వెంచర్ పేరుతో, హెచ్ఎండీఏ అనుమతులు లేకుండానే లేఅవుట్ ఏర్పాటు చేశారన్నారు. రెవెన్యూ సర్వేనంబర్లు 58/అ/ఆ, 59//ఆ, 760ఋ/ఆ, 761/ఋ/ఆ లల్లో 15 ఎకరాలు నాగారం మున్సిపాలిటీ రాంపల్లికి చెందిందన్నారు. చర్యు హెచ్ఎండీ అనుమతులు లేకున్నప్పటికీ గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శుల నుంచి అనుమతులు పొంది అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. లేఅవుట్‌లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకుండానే ప్లాట్‌ను విక్రయించి రియల్ ఎస్టేట్ డబ్బులు దండుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, కౌన్సిలర్ వెంచర్ నిర్వాహకులతో లోపాయికారి ఒప్పందం చేసుకుని, అక్కడ రూ.25 లక్షలతో అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. లేఅవుట్ నిర్వాహకులే అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ వారిని తప్పుదోవ పట్టించి మున్సిపల్ నిధులను మళ్లిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వప్రయోజనాలకు మున్సిపల్ నిధులను మళ్లించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ , కుమార్, శ్రీశైలం, బలరాం, విఘ్నేష్, నరేందర్, శ్రీధర్, నరేందర్ ,అశోక్ పాల్గొన్నారు.

ఆటలతో ఆరోగ్యం.. అదే మెడికవర్ హాస్పిటల్స్ కర్తవ్యం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెడికవర్ హాస్పిటల్స్ వివిధ విభాగాల వైద్యులు, ఎన్‌సీసీ గార్డెనియా మెంబెర్స్ మధ్య శుక్రవారం క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో మెడికవర్ హాస్పిటల్స్ కెప్టెన్ వీఎల్.కేశవ రెడ్డి, ఎన్‌సీసీ కెప్టెన్ మోజెస్, మెడికవర్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికృష్ణ, డాక్టర్ సతీష్ కుమార్ కైలాసం, డాక్టర్ మిథిల్ ఘుసే, మెడికవర్ నుంచి చాలా బాగా ఆడి మరికొంత మంది ఆటగాళ్లు గెలిచారు. అనంతరం డాక్టర్ మిథిల్ ఘుసే మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంట్ ఒత్తిడిని తగ్గించడానికి, ఆటల వల్ల మెదడు ఆరోగ్యానికి ఎంతో ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. పిల్లలు, పెద్దలకు ఆరోగ్యకరమైన అభివృద్ధికి ఆటలు అవసరం అన్నారు. పిల్లలు వాళ్ళకి తెలియని వాటిని కూడా ఆచరించడానికి, సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి, ఉత్తమ వ్యూహాలను రూపొందించడానికి, కొత్త విశ్వాసం, పరిష్కార నైపుణ్యాలు పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చేతికి, కంటికి సమన్వయం పెరుగుతుందనీ, వేగంగా, మరింత ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవడం వంటివి ఆటలతోనే సాధ్యం అన్నారు. అవుట్‌డోర్ యాక్టివిటీస్ ఫిజికల్ స్టామినా, ఫిట్‌నెస్‌ని పెంచడానికి సహాయపడతాయని చెప్పారు. ఆరుబయట ఆటలు ఆడటం వల్ల వారి కండరాలు, ఎముకలను బలోపేతం చేయడం, రోగనిరోధక శక్తిని పెంపొందించడం, వివిధ తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికృష్ణ, పర్చేస్ హెడ్ కేశవరెడ్డి, డాక్టర్ సతీష్ కుమార్ కైలాసం, డాక్టర్ మిథిల్ ఘుసే, సీఎఫ్ఓ వినిత్, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ నియోజకవర్గంలోని హౌసిం గ్ బోర్డ్ డివిజన్ డైమండ్ హిల్స్‌లో గడ్డం యాదయ్య కుషాయిగూడ ఆర్టీసీ డీపో కంట్రోల ర్‌గా పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయన నివాసానికి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ వెళ్లి శాలువా కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారుం. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య కరుణాకర్, పెరిక రాజు, సుశీల్, నాగరాజు పాల్గొన్నారు. **నవతెలంగాణ-కాప్రా**



బీజేపీ సీనియర్ నేత గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో నేరేడ్‌మేట్ రామాలయం టెంపుల్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ స్వంతంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తున్నట్టు తెలిపారు. **నవతెలంగాణ-నేరేడ్‌మెట్**

యాదయ్య పదవీ విరమణ కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో పని చేసే సీనియర్ ఎంఎన్ఓ యాదయ్య పదవీ విరమణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయలత మాట్లాడుతూ ఉద్యోగ భాద్యతల నిర్వాహణలో యాదయ్య నిబద్ద తను ప్రశంసించారు. వివిధ అస్పత్రుల సిబ్బంది మాట్లాడుతూ సహణశీలి, పరోపకారమే పెన్నిధిగా, ఉద్యోగ భాధ్యతలే పరమావదిగా భావించి ఎంతో మందికి భాసటగా నిలిచిన యాదయ్య పదవీ విరమణ చేయడం భాధాకరమని వ్యాఖ్యానించారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖా ఉపాద్యక్షులుగా పని చేస్తున్న యాదయ్య పదవీ విరమణ కార్యక్రమ సమావేశంలో అర్ఎంఓ డాక్టర్ నిర్మల, ఎచ్.ఎన్ సముద్ర, టిజీయంయీ యూ ఉపాద్యక్షులు ఎంఎస్ రాజు, వేణుకుమార్, శాంత్ కుమార్, రవికుమార్ సంతోజు, జగన్మోహన్ రావ్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ శాఖా అధ్యక్షులు యూసూప్, భూమయ్య, ఆరోగ్యమ్మ, సుశీల, సంతోష్, ఎం.ఎన్.జే ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాల్టీలో అభివృద్ధి పనులకు తీర్మానాలు

నవతెలంగాణ-మేడ్చల్



దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు పాలకవర్గం తీర్మానం చేశారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో 1-18 వార్డుల ఓపెన్ నాలాలను మట్టిని హిటచ్చితో శుభ్రము చేయుటకు రూ.10 లక్షలు, 1-18 వార్డుల డ్రైనేజ్ లైన్ రిపేర్లకు, రూ.10 లక్షలు , 1-18 వార్డుల పైప్ లైన్ రిపేర్లకు, రూ. 10 లక్షలు, 1-18 వార్డుల బోర్స్ మేంటనేన్స్ కొరకు, రూ.10 లక్షలు, లైమ్ పౌడర్ కొనుగోలుకు లక్ష రూపాయలు, దశాబ్ది ఉత్సవాలకు 10,75,000/-పారిశుద్ధ సిబ్బందికి ఆరు నెలలకు సబ్బులు, యప్రాన్స్ , గ్లౌస్‌లు, రెయిన్ కోట్స్ రూ. 6,70,000/-,బోనాల ఏర్పాట్ల నిమిత్తం గుడుల వద్ద మొరం పోయుటకు లైటింగ్ వేయుటకు ,పెయింటింగ్ వేయుటకు 10 లక్షలు మొత్తము కోటి రూపాయలు మున్సిపల్ సాధారణ నిధులతో పబ్లిక్ టాయిలేట్స్ మేయింటనేన్స్‌కు ప్రతి నెల 42500/- స్వచ్ఛ్ సర్వేక్షన్ కొరకు ఆరు లక్షల రూపాయలు స్వచ్ఛ్ సర్వేక్షన్ నిధుల తో ఖర్చు చేయుటకు, తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ స్వామి, మేనేజర్ వెంకటేశం కౌన్సిలర్లు నాను నాయక్, నాగయిపల్లి సుజాత, కొత్త హేమలత, మంగల్ పురి వెంకటేష్ , కొత్త సురేఖ, వరగంటీ వెంకటేష్,మాదిరెడ్డి పావని రెడ్డి ,సంపన్ బోల్ స్వప్న , గోగుల సరిత, ముప్ప శ్రీలత, గురువెళ్లి వెంకటరమణ ,పాండాల అనురాధ , వసుపతి రమేష్ గౌడ్, రామారం శ్రీహరి గౌడ్ ,కందాడీ చెన్నారెడ్డి పాల్గొన్నారు.

కొత్త మెనూను ఆవిష్కరించిన పోష్ నోష్ బార్ అండ్ కిచెన్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లోని తమ అద్భుతమైన డైనింగ్ అనుభవాల పరంగా ప్రసిద్ధి చెందిన కలినరీ డెస్టినేషన్, లైవ్లీ బార్ అండ్ కిచెన్, పోష్ నోష్, తమ సరికొత్త మెనూని విడుదల చేసింది. భారతదేశం అంతటా (తెలంగాణ, ఎపి,టీఎన్, కేరళ మరియు కర్ణాటక), ఆసియా, ఇటలీ, కాంటినెంటల్ యూరప్‌లోని అద్భుతమైన వంటకా లను కలిగి ఉన్న మెరుగైన మెనూతో, మీ టేస్ట్ బడ్స్ కోసం ఈ కలినరీ వండర్‌ల్యాండ్ మనోహరమైన ప్రయాణాన్ని అందిస్తుంది. ఇది విలక్షణమైన స్థానిక రుచుల అనుభవాన్ని, భోజన వైవిధ్యతను ఆస్వాదించడానికి మిమ్మల్ని అనుమతిస్తుందన్నారు. ఈ సందర్భంగా పోష్ నోష్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ సాయి మోహన్ నల్లం మాట్లాడుతూ, "మా కొత్త మెనూని పరిచయం చేయడం పట్ల చాలా సంతోషంగా ఉందని, ఇది కలినరీ నైపుణ్యం పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ - ఫిల్మ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో మన బస్తీ -మన బడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పుస్తకాలు యూనిఫామ్లనూ స్థానిక కార్పొరేటర్ వెంకటేష్, విద్యాశాఖ అధికారి శ్యాముల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బృందం తదితరులు కలిసి పంపిణీ చేశారు. నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని వారికి ఉన్న చిన్న చిన్న సమస్యలను విద్యాశాఖ మంత్రి, అధికారి దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కార్పొరేటర్ తెలిపారు.

పీవీ నర్సింహారావు కరుడుగట్టిన విప్లవవాది

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశానికి ఎన్నో సేవలందించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కరుడుగట్టిన విప్లవవాది అని ఆయన తనయుడు పీవీ ప్రభాకర్ రావు అభివర్ణించారు. ఎన్నో రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చి విప్లవాత్మక మార్పు కోసం పరితపించేవారనీ, చుట్టూ ఉన్న సమాజాన్ని మార్చాలనే కోణంలోనే ఆయన పనితనం ఉండేదని గుర్తు చేశారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో నిర్వహించిన పీవీ నరసింహారావు జయంతి సభ సందర్భంగా పలువురు వక్తలు మాజీ ప్రధాని ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు.

ఎంపీ-నాగోల్ ట్రాక్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెదక్ లోక్‌సభ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం నాగోల్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆర్టీవో జి.సురేష్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. ఎంపీ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకునేందుకు రావడంతో అధికారులు నిబంధనల మేరకు ఆయనకు డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించి అనంతరం లైసెన్స్ కార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు రఘు కుమార్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రాథమిక వైద్యం మరింత బలోపేతం కావాల్సిందే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరగకుండా ఆ సమాజం ప్రగతిని సాధించలేరనేది సత్యం. కరోనా మహమ్మారితో ప్రపంచవ్యాప్తంగా ఆర్థికంగా బలంగా ఉన్న దేశాలకు సైతం మహమ్మారి దెబ్బకు వణికిపోవడం, ప్రజారోగ్య వ్యవస్థ బలంగా ఉన్న దేశాలు ధీటుగా ఎదుర్కొనడం కండ్ల ముందు సాక్షాత్కరించిన దశ్యం. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వాలు ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించాయి. అదే క్రమంలో రాష్ట్రం ప్రభుత్వ వైద్యవ్యవస్థను బలోపేతం చేసేందుకు పూనుకున్నది. ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యలు, కార్యక్రమాలు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి. అదే సమయంలో ప్రాధాన్యతలను గుర్తించాల్సిన విషయంపై పలు సూచనలు వస్తున్నాయి. వాటిని పరిగణలోకి తీసుకుంటే ప్రజలకు మరింత మేలు జరిగే అవకాశముంది.

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నది. ఇప్పటికే ప్రభుత్వ, ప్రయివేటు మెడికల్ కాలేజీల నుంచి రాబోయే మూడు, నాలుగేండ్లలో ప్రతీ ఏడాది 8 వేల మందికిపైగా ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని బయటికొచ్చే వారి సేవలను ప్రజలకు



ఉపయోగించుకునేలా నియామకాలు చేపట్టాల్సి ఉంటుంది. లేకపోతే ప్రయివేటు లేదా విదేశాలకు ఉపాధి కోసం వెళ్లే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది.

ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఇప్పటికే రాష్ట్రంలో మాతా, శిశు మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగింది. వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ కార్యక్రమాల్లోనూ ముందు వరసలో నిలిచింది. అదే సమయంలో ప్రాథమిక వైద్యాన్ని బలోపేతం చేసేందుకు పెద్ద ఎత్తున బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల వ్యవస్థను తీసుకొచ్చి వైద్యరంగాన్ని మూడంచెల నుంచి ఐదెంచల వ్యవస్థగా మార్చి క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసింది. వీటి ద్వారా ప్రజలకు చిన్న, చిన్న రోగాలు వచ్చిన సందర్భాల్లో మందులిచ్చేందుకు ఉపయోగిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివారణ, చికిత్స, పునరావాసం, అవసానదశలో ఉపశమనం (పాలియేటివ్ కేర్) లాంటివి ప్రాథమిక ఆరోగ్య దశలోనే అందేలా చూడాలని సూచించింది. ఆ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తీర్చిదిద్దితే బాగుంటుందని డాక్టర్లు సూచిస్తున్నారు. ఆరోగ్య అవగాహన, దాని పట్ల ప్రేరణ కలిగిస్తూ, ప్రవర్తనలు, అలవాట్ల వల్ల వచ్చే రోగాల నుంచి బయటపడేందుకు ప్రాథమిక స్థాయిలోనే నిర్మాణం ఉండాల్సిన అవసరముంది. అక్కడి ప్రాథమిక వైద్యమందించే డాక్టర్లకు ఈ మేరకు తగిన శిక్షణ ఇస్తే బాగుంటుంది. ఈ దిశగా కుటుంబంలోని అన్ని వయస్సుల వారి ఆరోగ్యాన్ని చూడగలిగిన ఫ్యామిలీ మెడిసిన్ చదివిన వైద్యుల సేవలను ఉపయోగించుకోవచ్చు. ఇప్పటికే ఫ్యామిలీ మెడిసిన్ (కుటుంబ వైద్యం) చదివిన వారి సేవలను ఉపయోగించుకున్న రాష్ట్రాలు, దేశాల్లో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ బలోపేతంగా ఉన్న అనుభవాలున్నాయి. పాఠశాల స్థాయిలోనే ఆరోగ్య అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా కూడా మెరుగైన ఫలితాలుంటాయని నిపుణులు సూచిస్తున్నారు.

ప్రాథమిక ఆరోగ్యానికి ఎక్కువ నిధులు కేటాయించాలి : డాక్టర్ శ్రీనివాస్

ఆరోగ్యరంగ బడ్జెట్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎక్కువ నిధులు కేటాయించాలని అకాడమీ ఆఫ్ ఫ్యామిలీ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరగడం శుభపరిణాం. మాతా, శిశువుల ఆరోగ్యం, మరణాలను తగ్గించారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ లాంటి వాటిలో మంచి ప్రగతి కనిపిస్తున్నది. నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) క్లినిక్‌లు నామమాత్రంగా మారాయి. వాటిలో ఉన్న వైద్యులకు బిహేవియర్ ఛేంజ్ కౌన్సిలింగ్ పద్ధతిపై శిక్షణ ఇవ్వాల్సిన అవసరముంది. ఎన్ఎంసీ గుర్తించిన ఫ్యామిలీ మెడిసిన్ రెండు సంవత్సరాల కోర్సును జిల్లా ఆస్పత్రులు, 50 బెడ్లు, 100 బెడ్లు ఉన్న ఆస్పత్రుల్లో ప్రారంభించాలి. ఫ్యామిలీ మెడిసిన్ చేసిన డాక్టర్ల సేవలు ప్రాథమిక ఆరోగ్య సేవల్లో గణనీయంగా ఉపయోగపడతాయి.

మహమ్మారులను ఎదుర్కొనేందుకు సిద్ధం

- **కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు శుభపరిణామం**
- **వైద్యవిద్యలో నాణ్యత అవసరం**
- **నవతెలంగాణతో డాక్టర్ బుర్రి రంగారెడ్డి**

నేడు డాక్టర్స్ డే. ఆరోగ్య సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించే డాక్టర్లకు శుభాకాంక్షలు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ పరిస్థితిపై ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా సంస్థ అధ్యక్షులు, హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయం ఆచార్యులు, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ ఆచార్యులు డాక్టర్ రంగారెడ్డి బుర్రితో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ...

నవతెలంగాణ : రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ పరిస్థితి ఎలా ఉంది?

డాక్టర్ రంగారెడ్డి : ప్రజారోగ్య వ్యవస్థను కోవిడ్-19 ముందు, తర్వాతగా పరిశీలించాలి. కరోనా మహమ్మారిని చవిచూసిన తర్వాత ప్రజలు, పాలకులు, విధాన రూపకర్తలకు ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం చేయాల్సిన ప్రాధాన్యత అర్థమైంది. ఆ మేరకు మౌలిక సదుపాయాలు, ఐసీయూ బెడ్లు, ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యం, జీనోమ్ సీక్వెన్స్, జీనోమ్ సర్వైలెన్స్ గణనీయంగా పెరిగాయి. అంతకు ముందు అంతంత మాత్రంగా ఉండేవి. డాక్టర్లు, నర్సుల కొరత తీవ్రంగా ఉండేది.

నవతెలంగాణ : రాబోయే కాలంలో మహమ్మారులు వస్తే ఎదుర్కొనేందుకు ఇవి సరిపోతాయా?



డాక్టర్ రంగారెడ్డి : ఇంకా సామర్థ్యం పెంచుకోవాలి. నిధులు ఎక్కువగా కేటాయించాలి. డాక్టర్లు, నర్సులతో సహా ఆరోగ్యసంరక్షణ సిబ్బందికి నైపుణ్య శిక్షణ తక్షణావసరం. కొత్త మెడికల్ కాలేజీల రాకతో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన డాక్టర్ల సంఖ్యకు చేరువలో ఉన్నాం. అయితే వైద్యవిద్యలో నాణ్యత పెంచే చర్యలు చేపట్టాలి.

నవతెలంగాణ : ఇటీవల నిర్వహించిన జీ-20 సమావేశంతో ఎలాంటి ఫలితాన్ని ఆశించవచ్చు?

డాక్టర్ రంగారెడ్డి : ఆ సమావేశంలో భవిష్యత్తులో వచ్చే మహమ్మారులు రాకుండా నివారించడం, ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండడం, వ్యూహాత్మకంగా ఎలా స్పందించాలి? అనే అంశంపై మంచి చర్చ జరిగింది. అక్కడ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచ దేశాలు అమలు చేస్తే మహమ్మారులను ఎదుర్కోగలుగుతాం.

నవతెలంగాణ : రాష్ట్రంలో ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలేంటి? వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవాలి?

డాక్టర్ రంగారెడ్డి : జీవనశైలి, ఆహారపు అలవాట్లతో వచ్చిన మార్పులతో ఇటీవల నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (అసాంక్రమిత వ్యాధులు) పెరిగాయి. చిన్న వయస్సు వారిలో గుండెపోటు, మధుమేహం రావడం చూస్తున్నాం. ఆహారంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యాయమం చేసుకునేందుకు క్రీడామైదానాలను అభివృద్ధి చేయాలి.

నవతెలంగాణ : సీజనల్ వ్యాధులు తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

డాక్టర్ రంగారెడ్డి : సీజనల్ వ్యాదులు రాకుండా వర్షకాలానికి ముందుగానే కార్యాచరణ చేపట్టి నిధులు కేటాయించి నివారణ చర్యలు తీసుకోవాలి. పారిశుధ్యంపై మరింత శ్రద్ధ వహించాలి. యాంటీ బయాటిక్స్ విచ్చలవిడిగా వాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హత లేని వారు చిన్న, చిన్న రోగాలకు అవగాహన లేమితో విపరీతంగా యాంటీబయాటిక్స్ రాస్తున్నారు. రాబోయే కాలంలో ఇవి పని చేయకుండా నిర్వీర్యమయ్యే ప్రమాదముంది. పరిశుభ్రంగా ఉండడం అలవాటుగా మార్చుకోవాలి. దోమల నివారణ, పారిశుధ్యం వంటి చర్యలు సంయుక్తంగా చేపట్టాలి. ఇన్ఫెక్షన్ రాకుండా చూసుకుంటే యాంటీబయాటిక్స్ వాడే అవసరముండదు. లేకపోతే నాన్న పులి వచ్చే... అన్నట్టు యాంటీ బయాటిక్స్ నిజంగా అవసరమైనప్పుడు ఉపయోగపడవు.

జాతీయ వైద్యుల దినోత్సవం శుభాకాంక్షలు

- **జనరల్ సర్జన్ డాక్టర్ ఉపేందర్**

నవతెలంగాణ-సంతోష్ నగర్

జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వైద్యులందరికీ జనరల్ సర్జన్ డాక్టర్ ఉపేందర్ శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ .. గత 32 సంవత్సరాలుగా 1994 ప్రతి సంవత్సరం జూలై 01న జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రముఖ వైద్యుడు బీధాన్ చంద్ర రాయ్, రాజకీయవేత్త స్వతంత్ర సమరయోధుడు మరియు వైద్య కోసం న్యాయవాదిగా పనిచేశారని గుర్తు చేశారు. వైద్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి వేరొకరి ప్రాణాలను కాపాడేందుకు ఆరోగ్యంగా మెరుగుపరచడానికి అంకిత భావంతో పనిచేసే వారన్నారు. మానవ ఆరోగ్యం పట్ల వారి సహకారం అంచనాలకు మించిందని కోవిడ్ 19, డిసీజ్ ఎక్స్, ప్లేగులు, ఫ్లూ, ఎయిడ్స్, ఎబోలా వంటి మహమ్మారి



పరిస్థితిని ఎదుర్కొనేందుకు మరియు సాధారణ ప్రజలను రక్షించడానికి వారు ఎల్లప్పుడూ మొదటిగా ఉండే వారన్నారు. ఆయన మహాత్మా గాంధీ కి వ్యక్తిగత వైద్యుడు వైద్య, సైన్సు, ప్రజా వ్యవహారాలు, తత్వశాస్త్రం, కలలు సాహిత్యం వంటి రంగాల్లో పనిచేస్తున్న ప్రముఖ వ్యక్తిని గుర్తించడానికి 1976 సంవత్సరంలో బీసీ రాయ్ జాతియ అవార్డును అతని జ్ఞాపకార్థం సొంతం చేసుకున్నారన్నారు. సమాజంలో వైద్యులకు కీలక పాత్ర ఉందన్నారు జీవితాలకు రోగుల శ్రేయస్సు కోసం అంకితం చేస్తున్నారన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సమాజంలో వైద్యుల పాత్రల ప్రాముఖ్యత గుర్తించి భారతదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు. జీవితాల అంకితం చేసే నైపుణ్యం కలిగిన వైద్య నిపుణులకు కలిగి ఉన్నందుకు గర్వపడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమన్నారు.

4 న దేవిరెడ్డి రామ కోటేశ్వరరావుకు గరిమెళ్ళ రంగస్థల పురస్కారం

నవతెలంగాణ-కల్చరల్

ఆధునిక కాలంలో తొలితరంలో రంగస్థల కళాకారునిగా పేరు పొందిన గరిమెళ్ళ రామ మూర్తి తెలుగు నాటక రంగాన్ని ఉద్దీపనం చేయడంలో విశేష కృషి చేశారు. సినీ నటులు జె.వీ. సోమయాజులు, జె.వీ. రమణ మూర్తి లతో కలసి పలు నాటకాలలో పాల్గొన్నారు. ఆయన 87 వ జయంతి ని పురస్కరించుకుని ప్రముఖ రంగస్థల సంస్థ రసరంజని నిర్వహణ లో తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్. టీ.ఆర్. కళా మందిరంలో జులై 4 వ తేదీన గరిమెళ్ళ రంగస్థల పురస్కారం రంగస్థల ప్రముఖుడు దేవి రెడ్డి రామ కోటేశ్వరరావుకు బహు కరించ నున్నట్లు కార్యదర్శి ముట్నూరు కామేశ్వర రావు, నటరాజ్, మోహన్ సేనాపతి తెలిపారు. నాటి కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ. రమణ, కళా పోషకుడు సారి పల్లి కొండల రావు అధ్యక్షత వహిస్తారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కిషన్ రావు, నటులు దుగ్గిరాల సోమేశ్వర రావు తదితరులు అతిథులుగా హాజరు అవుతారు. కార్యక్రమానికి తొలుత నిట్టల శ్రీరాం మూర్తి దర్శకత్వం లో సూర్య ప్రకాష్ కంచర్ల రచించన సత్యమేవ జయతే నాటిక ప్రదర్శన ఉంటుంది